teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 02 | సంచిక : 400 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 13 జూన్ 2024 | పేజీలు : 08 | వెల 5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

## విడుదలైన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల షెడ్యూల్

### అక్టోబర్ 21వ నుండి 27 వరకు మెయిన్స్ పరీక్షలు




హైదరాబాద్, జూన్ 12 (తీన్మార్ న్యూస్): గ్రూప్-1 మెయిన్స్ పరీక్షల షెడ్యూల్ను టీజీపీఎస్సీ విడుదల చేసింది. జూన్ 9న ప్రిలిమ్స్ నిర్వహించగా, అక్టోబర్ 21వ తేదీ నుంచి 27వ తేదీ వరకు హైదరాబాద్ లో మెయిన్స్ పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించింది. తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో పరీక్షలు ఉంటాయని తెలిపింది. అన్ని పరీక్షలు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5.30 గంటల వరకు నిర్వహిస్తాం అని టీజీపీఎస్సీ ప్రకటించింది. కాగా, ఈ నెల 9న టీఎస్పీఎస్సీ గ్రూప్ -1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించింది. త్వరలోనే కీ విడుదల చేయనున్నారు.




## విడుదలైన టీజీ టెట్-2024 ఫలితాలు

### అధికారులతో కలిసి రిలీజ్ చేసిన సీఎం రేవంత్ రెడ్డి

టీజీ టెట్-2024 ఫలితాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. టీజీ టెట్-2024కు 2,86,381 మంది అభ్యర్థులు ధరఖాస్తు చేసుకున్నారు. పేపర్-1పరీక్షకు 85,996 అభ్యర్థులు హాజరుకాగా అర్హత సాధించిన 57,725 అభ్యర్థులు కాగా పేపర్-2 పరీక్షకు 1,50,491 అభ్యర్థులు హాజరుకాగా 51,443 అభ్యర్థులు అర్హత సాధించారు.

హైదరాబాద్, జూన్ 12 (తీన్మార్ న్యూస్): పేపర్-1లో అర్హత సాధించిన వారు 67.13% కాగా పేపర్-2లో 34.18% అర్హత సాధించిన వారు https://schooledu.telangana.gov.in వెబ్ సైట్ లో ఫలితాలు అందుబాటులో ఉంచారు. 2023తో పోలిస్తే పేపర్-1లో 30.24% అర్హత శాతం పెరిగింది. 2023తో పోలిస్తే పేపర్-2లో 18.88% అర్హత శాతం పెరిగిందని సీఎం రేవంత్

మిగతా 2 లో



## రాష్ట్ర మంత్రులకు ల్యాండ్ క్రూయిజర్ కార్లు

హైదరాబాద్, జూన్ 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణ మంత్రులు ఇకపై అత్యాధునిక టెక్నాలజీతో రూపొందించిన ప్రభుత్వ వాహనాలలో ప్రయాణించనున్నారు. కేసీఆర్ సీఎం గా ఉన్నప్పుడు ఆయన కోసం రూపుదిద్దుకున్న కాస్లీ కార్లు మంత్రులకు ఇవ్వనున్నారు. రాష్ట్ర మంత్రులకు త్వరలో ల్యాండ్ క్రూయిజర్ కార్లు కేటాయించనున్నారు. పూర్తిస్థాయి

మిగతా 2 లో




## సింగరేణి యాజమాన్యం కీలక నిర్ణయం

**వారసత్వ ఉద్యోగాలకు ఏజ్ లిమిట్ను 35 నుంచి 40 ఏండ్లకు పెంపు**

**సింగరేణి సీఎండీ బలరాం ఉత్తర్వులు జారీ**

తెలంగాణ బ్యూరో, జూన్ 12 (తీన్మార్ న్యూస్): సింగరేణి యాజమాన్యం కీలక నిర్ణయం తీసుకుంది. వారసత్వ ఉద్యోగాలకు ఏజ్ లిమిట్ను 35 నుంచి 40 ఏండ్లకు పెంచింది. ఈ మేరకు సింగరేణి సీఎండీ బలరాం ఉత్తర్వులు జారీ చేశారు. దీన్ని 2018 మార్చి నుంచే వర్తింపజేస్తామని అందులో పేర్కొన్నారు. ఏజ్ లిమిట్ దాటిపోయి వారసత్వ ఉద్యోగాలకు అర్హత

మిగతా 2 లో




రాష్ట్రంలో భూసమస్యల పరిష్కారానికి కామన్ రెవెన్యూ కోడ్ తీసుకురావాలని ధరణి కమిటీ అభిప్రాయపడుతున్నదని సమాచారం. ఇప్పుడున్న భూచట్టాలన్నింటినీ ఒకే గొడుకు కిందకు తీసుకువచ్చి, భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని భావిస్తున్నది. ఉత్తరప్రదేశ్ తరహాలో మన రాష్ట్రంలోనూ కామన్ రెవెన్యూ కోడ్ అమలు చేస్తే, భూసమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని అభిప్రాయపడుతున్నది. దీనిపై త్వరలోనే ప్రభుత్వానికి ధరణి కమిటీ ప్రతిపాదనలు చేయనున్నట్టు తెలిసింది.

# ఒకే గొడుకు కిందకు భూచట్టాలు

**భూసమస్యల పరిష్కారానికి కామన్ రెవెన్యూ కోడ్ అమలుకు అభిప్రాయపడుతున్న ధరణి కమిటీ**

**త్వరలోనే ప్రభుత్వానికి ధరణి కమిటీ ప్రతిపాదనలు**






## అడ్డగోలు ఇసుక తవ్వకాలను అడ్డుకోవాలి

### అధికారులను ఆదేశించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో, జూన్ 12 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని నదుల తీరాల వెంబడి జరుగుతున్న అడ్డగోలు ఇసుక తవ్వకాలను అడ్డుకోవాలని అధికారులను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. గోదావరి తీరం వెంట నిఘా పెంచాలని స్పష్టం చేశారు. ఇసుక, వివిధ గనుల తవ్వకాలకు సంబంధించి వార్షిక క్యాలెండర్

మిగతా 2 లో



## ఆప్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

### నీటి కొరతపై తీసుకున్న చర్యలు ఏమిటని ప్రశ్నించిన సుప్రీంకోర్టు

న్యూ ఢిల్లీ, జూన్ 12 (తీన్మార్ న్యూస్): న్యూఢిల్లీలోని ఆప్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. మహానగరంలో నీటి కొరత తీవ్రంగా ఉంది. ఈ నేపథ్యంలో తీసుకుంటున్న చర్యలు ఏమిటని



## బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లా రెడ్డికి భారీ షాక్

### సర్వే నెం 82లో 33 గుంటల స్థలం మల్లారెడ్డి కాదని తేల్చిన అధికారులు

మేడ్చల్, జూన్ 12 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లా రెడ్డికి భారీ షాక్ తగిలింది. సుచిత్ర పరిధిలోని సర్వే నెంబర్ 82 లో ఉన్న 33 గుంటల స్థలం మల్లారెడ్డి కాదని రెవిన్యూ అధికారులు తేల్చారు. మేడ్చల్ కోర్టుకు నివేదిక అందజేశారు. సైబరాబాద్ పోలీసులకు సర్వే రిపోర్ట్ పంపించారు. కానీ

మిగతా 2 లో

## విద్యాసంస్థల ప్రారంభం నేపథ్యంలో ఆర్టీఏ అధికారులు అలర్ట్

**అన్ని స్కూల్స్, కాలేజీల బస్సుల ఫిట్నెస్ల పరిశీలనలు**

**ఫిట్గా లేని బస్సులు, వ్యాన్లను సీజ్**

**ఈ నెల 9న "ఆందోళన కలిగిస్తున్న ఫిట్నెస్" శీర్షికకు స్పందన**

తెలంగాణలో బడి గంట మోగింది. వేసవి సెలవుల అనంతరం గవర్నమెంట్, ప్రైవేట్ బడులన్నీ తెరుచుకున్నాయి. మరోవైపు విద్యాసంస్థల ప్రారంభం నేపథ్యంలో ఆర్టీఏ అధికారులు అలర్ట్ అయ్యారు. బుధవారం ఉదయం నుంచి అన్ని స్కూల్స్, కాలేజీల బస్సుల ఫిట్నెస్లను పరిశీలిస్తున్నారు. ఫిట్గా లేని బస్సులు, వ్యాన్లను సీజ్ చేస్తున్నారు.



తీన్మార్

ఆందోళన కలిగిస్తున్న ఫిట్నెస్




తెలంగాణ బ్యూరో, జూన్ 12 (తీన్మార్ న్యూస్): మరోవైపు బుధవారం నుంచి బడులు ప్రారంభం అవుతున్న నేపథ్యంలో మంగళవారం స్పెషల్ డ్రైవ్ పేరిట చెకప్ లిస్ట్ పంపించారు అధికారులు. అయినా కొన్ని విద్యా సంస్థలు బస్సులు, వ్యాన్లను ఆర్టీఏ కార్యాలయాలకు ఫిట్నెస్ టెస్టులకు పంపలేదు. దీంతో అధికారులే రంగంలోకి దిగి దాడులు

మిగతా 2 లో

## హైదరాబాద్ బిర్యాని బ్రాండ్ ఇమేజీని కాపాడాలి

**హెూటళ్ల యజమానులతో మంత్రి దామోదర రాజనర్సింహ**

**కల్తీపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరికలు**



ఆహారాన్ని కల్తీ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి దామోదర రాజనర్సింహ హెచ్చరించారు. ఫుడ్ సేఫ్టీకి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సెక్రటేరియెట్లో తెలంగాణ స్టేట్ హెూటల్స్ అసోసియేషన్, నేషనల్ రెస్టారెంట్స్ అసోసియేషన్, ఆయిల్ మర్చంట్ అసోసియేషన్, బార్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్, ఇండియన్ డైలీ మిల్క్ ప్రొడక్ట్స్ అసోసియేషన్, తెలంగాణ ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ అసోసియేషన్, తెలంగాణ రోలర్ ఫ్లోర్ మిల్లర్స్ అసోసియేషన్, బేకరీ అండ్ ఐస్ క్రీమ్స్ అసోసియేషన్ ప్రతినిధులతో మంత్రి భేటీ అయ్యారు.

హైదరాబాద్, జూన్ 12 (తీన్మార్ న్యూస్): కష్టమర్లకు నాణ్యమైన ఆహారం అందించడంలో సామాజిక బాధ్యతతో వ్యవహరించాలని వారికి మంత్రి సూచించారు. హైదరాబాద్ బిర్యానీకి, పుడ్డుకు ఓ బ్రాండ్ ఉందని, ఆ ఇమేజ్ను కాపాడాలన్నారు. ఇకపై ప్రతి ఆరు నెలలకు ఒకసారి వర్క్ షాప్

మిగతా 2 లో



## వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 88 ఎమ్మెల్యే సీట్లు సాధిస్తాం

### రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకువస్తాం

### ధీమా వ్యక్తం చేసిన కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

తీన్మార్ వెబ్ డెస్క్, జూన్ 12 (తీన్మార్ న్యూస్): కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. బుధవారం చంద్రబాబు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరయ్యేందుకు బండి సంజయ్ ఏపీకి వెళ్లారు. ఈ కార్యక్రమం

మిగతా 2 లో

# విడుదలైన టీజీ టెట్-2024 ఫలితాలు

**మొదటి పేజీ తరువాయి**

అన్నారు. టెట్ దరఖాస్తుల సమయంలో ఎన్నికల కోడ్ కారణంగా టెట్ దరఖాస్తు ఫీజు తగ్గింపు నిర్ణయాన్ని ఎన్నికల కమిషన్ అంగీకరించలేదన్నారు. ఈ నేపథ్యంలో దరఖాస్తు దారులకు ఉపశమనం కలిగించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. టెట్-2024లో అర్హత సాధించని దరఖాస్తుదారులకు వచ్చే టెట్ కు ఉచితంగా దరఖాస్తు చేసుకునే వెలుసుబాటు కల్పించింది. టెట్-2024లో అర్హత సాధించిన వారికి ఒకసారి ఉచితంగా డీఎస్సీ దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించింది

# సింగరేణి యాజమాన్యం కీలక నిర్ణయం

**మొదటి పేజీ తరువాయి**

కోల్పోయి చాలామంది కార్మికుల వారసులు ఏండ్లుగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో వయోపరిమితి పెంచాలని కార్మిక సంఘాలు చాలా ఏండ్లుగా డిమాండ్ చేస్తున్నాయి. కానీ గత బీఆర్ఎస్ సర్కార్ పట్టించుకోలేదు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలు ఈ అంశాన్ని సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి సింగరేణి యాజమాన్యంతో చర్చలు జరిపించారు. వయోపరిమితి పెంచుతూ సింగరేణి యాజమాన్యం తీసుకున్న నిర్ణయంతో దాదాపు 700 మంది కార్మికుల వారసులకు లబ్ధి చేకూరనుంది.

**2018 నుంచి వారసత్వ ఉద్యోగాలు**

సింగరేణిలో 2018 ఏప్రిల్ నుంచి వారసత్వ ఉద్యోగాల విధానం అమలు చేస్తున్నారు. సంస్థలో పనిచేస్తూ కార్మికుడైనా, ఉద్యోగైనా చనిపోతే వాళ్ల వారసుల్లో ఒకరికి ఉద్యోగం ఇస్తారు. అలాగే అనారోగ్య కారణాల రీత్యా మెడికల్ బోర్డు అన్‌ఫిట్‌గా ప్రకటించిన కార్మికుల వారసులను కూడా ఉద్యోగాల్లోకి తీసుకుంటారు. ఈ ఉద్యోగాలకు ఏజ్ లిమిట్ 35 ఏండ్లు పెట్టారు. కానీ 2018 ఏప్రిల్ నుంచి మెడికల్ఇన్‌వాలిడేషన్ అయిన కార్మికుల వారసుల్లో చాలామందికి 36 నుంచి 38 ఏండ్లు ఉండటంతో, వాళ్లు వారసత్వ ఉద్యోగాలకు అనర్హులయ్యారు. అలాగే కరోనా సమయంలో రెండేండ్ల పాటు మెడికల్ బోర్డు నిర్వహించకపోవడం వల్ల మరికొందరు వయోపరిమితి దాటిపోయారు. దీంతో ఏజ్ లిమిట్ 40 ఏండ్లకు పెంచాలని చాలా కాలంగా కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. ఏజ్ లిమిట్ దాటిపోవడంతో ఉద్యోగం రాదని కొందరు తప్పనిసరి పరిస్థితుల్లో ఫైనల్ సెటిల్ మెంట్ చేసుకున్నారు.

**సాధారణ ఉద్యోగాలకు 30 ఏండ్లే**

సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలకు మాత్రమే ఏజ్ లిమిట్ 35 నుంచి 40 ఏండ్లకు పెంచారు. నోటిఫికేషన్ల ద్వారా భర్తీ చేసే సాధారణ ఉద్యోగాలకు ఎప్పటిలాగానే ఏజ్ లిమిట్ 30 ఏండ్లు ఉంటుంది. దేశంలోని బొగ్గు సంస్థలలో ఉద్యోగాలు పొందేందుకు కోల్‌మైన్స్ యాక్ట్ ప్రకారం వయసును 18 సంవత్సరాలుగా నిర్ణయించారు. అండర్ గ్రౌండ్ కోల్ మైన్స్‌లోకి నడుచుకుంటూ వెళ్లి డ్యూటీ చేసి మళ్లీ పైకి వచ్చే ఉద్యోగం కావడంతో చాలా మంది మోకాళ్ల నొప్పులతో బాధపడుతుంటారు. దీంతో ప్రభుత్వ ఉద్యోగాల మాదిరి ఎక్కువ ఏజ్ ఉన్నోళ్లు సింగరేణిలో చేరేందుకు అవకాశం లేదు.

**అర్హులకు వెంటనే ఉద్యోగాలు**

ఏజ్ లిమిట్ ను 40 ఏండ్లకు పెంచడంతో అర్హులైన వారికి వెంటనే ఉద్యోగాలు ఇస్తాం. ఇది 2018 మార్చి 9 నుంచే వర్తిస్తుంది. వారసత్వ ఉద్యోగాల కోసం సంబంధిత ఏరియాలో అర్హులు దరఖాస్తు చేసుకోవాలి. అయితే ఇప్పటికే ఉద్యోగానికి బదులు సెటిల్ మెంట్ చేసుకున్నవారు గానీ, అర్హులైన వేరే వారసుడికి ఉద్యోగం పొందినవారు గానీ దీనికి అనర్హులు. ఇప్పటివరకు పాత గరిష్ట వయోపరిమితి నిబంధన ప్రకారం ఉద్యోగం పొందలేని, ఎటువంటి సెటిల్మెంట్ జరగని కేసులకు మాత్రమే ఇది వర్తిస్తుంది.

# ఆప్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

**మొదటి పేజీ తరువాయి**

ఆప్ ప్రభుత్వాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. దేశ రాజధాని న్యూఢిల్లీలో మంచి నీటి కొరత నేపథ్యంలో ఆప్ ప్రభుత్వానికి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, ప్రసన్న బి వార్లేతో కూడిన ధర్మాసనం పలు ప్రశ్నలను సంధించింది. ట్యాంకర్ మాఫియా నియంత్రణతోపాటు మంచి నీటి వృధాను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమిటని ప్రశ్నించింది. ట్యాంకర్ మాఫియాను నియంత్రించ లేక పోతున్నారంటూ ఆప్ ప్రభుత్వంపై ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ మాఫియాపై అరికట్టేందుకు జోక్యం చేసుకోవాలని ఢిల్లీ పోలీసులను ఆదేశించమంటారా అంటూ సుప్రీంకోర్టు ధర్మాసనం సూటిగా ఆప్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. టాంకర్ మాఫియాపై ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు తీసుకున్నారు? వారిపై ఒక్క ఎఫ్ఐఆర్ అయినా నమోదు చేశారా? అని ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించింది. మంచి నీరు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఈ విషయాన్ని అన్ని మీడియా చానెల్స్‌లో ప్రసారమవుతుందని ఈ సందర్భంగా గుర్తు చేసింది. వేసవిలో నీరు లేక పోవడంతో మంచి నీటి వృధాను అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలు ఏమిటని ప్రభుత్వాన్ని ధర్మాసనం నిలదీసింది. ఈ అంశంపై నేడు విచారణ చేపడతామని సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది.

# హైదరాబాద్ బిర్యాని బ్రాండ్ ఇమేజీని కాపాడాలి

**మొదటి పేజీ తరువాయి**

నిర్వహిస్తామని, అవగాహన సదస్సులను ఏర్పాటు చేస్తామని మంత్రి వెల్లడించారు. హైదరాబాద్‌ను ఫుడ్ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా తీర్చిదిద్దుతున్నామని, ఇందుకు సహకరించాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, డైరెక్టర్ శివలీల, తెలంగాణ స్టేట్ హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకట్ రెడ్డి, రెస్టారెంట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల ప్రారంభం నేపథ్యంలో ఆర్టీఏ అధికారులు అలర్ట్

**మొదటి పేజీ తరువాయి**

నిర్వహిస్తున్నారు. ఇక తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా బడిబాట ప్రారంభమైంది. జూన్ 19వ తేదీ వరకు కొనసాగనున్న బడిబాటలో భాగంగా ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యను పెంచడమే సర్కార్ లక్ష్యంగా పెట్టుకుంది. ప్రభుత్వ స్కూళ్లలో చదివితే వచ్చే విద్యా, అవకాశాలపై తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించనున్నారు.

కాగా ఈ నెల ఆదివారం 9న ఇదే "తీన్మార్ తెలుగు దినపత్రికలో" "ఆందోళన కలిగిస్తున్న ఫిట్నెస్" ఫిట్నెస్ లేని స్కూల్ వ్యాన్ల తో విద్యార్థులకు భరోసా కరువు అను పెద్ద శీర్షికగా ప్రయివేట్ పాఠశాలల యొక్క స్కూల్ వ్యాన్ల వాటి ఫిట్నెస్ లేని కారణంగా జరిగే, అవకాశం ఉన్న అతి దారుణ పరిస్థితుల గురించి, విద్యార్థులకు జరుగు నష్టాల గురించి వాస్తవ, అవాస్థవాలను, గత సంఘటనలతో కూడిన ఉదాహరణలను ప్రచురించడం జరిగినది. దీనికి స్పందించిన ప్రభుత్వం, అధికారులు స్పెషల్ డ్రైవ్ చెకప్ లిస్ట్ పేరిట ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. ఈ ఘటన పట్ల సర్వత్ర హర్షం వ్యక్తం చేయడం జరిగింది.

# అడ్డగోలు ఇసుక తవ్వకాలను అడ్డుకోవాలి

**మొదటి పేజీ తరువాయి**

రూపొందించి వెంటనే టెండర్లు పిలవాలని సూచించారు. ఆయన సెక్రటేరియెట్‌లో గనుల శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల ప్రాజెక్టుల రిపేర్లకు ఇసుక తరలింపులో ఆటంకం కలగకుండా చూడాలన్నారు. గ్రానైట్ క్వారీలకు వేసిన ఫైన్ ల వసూలు, ప్రస్తుతం వాటి పరిస్థితిని సమీక్షించాలన్నారు. గనుల శాఖలో ఆదాయాలు పెంచే మార్గాలను అన్వేషించాలని చెప్పారు. ఇసుక రీచ్ లను ఆయా ప్రాంతాల్లోని మహిళా సంఘాలకు కేటాయించాలని తెలిపారు. ఇసుక ర్యాంపు నుంచి వినియోగదారునికి చేరేవరకు దళారీ వ్యవస్థ లేకుండా ప్రణాళికలు రూపొందించుకోవాలని అధికారులకు సూచించారు.

# ఒకే గొడుకు కిందకు భూచట్టాలు

తెలంగాణ బ్యూరో, జూన్ 12 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో భూసమస్యల పరిష్కారానికి కామన్ రెవెన్యూ కోడ్ తీసుకురావాలని ధరణి కమిటీ అభిప్రాయపడుతున్నదని సమాచారం. ఇప్పుడున్న భూచట్టాలన్నింటినీ ఒకే గొడుకు కిందకు తీసుకువచ్చి, భూసమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని భావిస్తున్నది. ఉత్తరప్రదేశ్ తరహాలో మన రాష్ట్రంలోనూ కామన్ రెవెన్యూ కోడ్ అమలు చేస్తే, భూసమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని అభిప్రాయపడుతున్నది. దీనిపై త్వరలోనే ప్రభుత్వానికి ధరణి కమిటీ ప్రతిపాదనలు చేయనున్నట్టు తెలిసింది. అలాగే క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వేతో రైతుల భూములకు హద్దులు నిర్ణయించడంతో పాటు పక్కా విస్తీర్ణంతో పాస్ బుక్‌లు జారీ చేయాలని కమిటీ అభిప్రాయపడుతున్నది. అదే విధంగా గ్రామ స్థాయిలో రెవెన్యూ యంత్రాంగం ఉండాలని పేర్కొంటున్నది. త్వరలోనే ఈ సిఫార్సులను ప్రభుత్వానికి అందజేయనున్నట్టు తెలిసింది. అలాగే క్షేత్రస్థాయిలో సమగ్ర సర్వేతో రైతుల భూములకు హద్దులు నిర్ణయించడంతో పాటు పక్కా విస్తీర్ణంతో పాస్ బుక్ లు జారీ చేయాలని కమిటీ అభిప్రాయపడుతున్నది. అదే విధంగా గ్రామ స్థాయిలో రెవెన్యూ యంత్రాంగం ఉండాలని పేర్కొంటున్నది. త్వరలోనే ఈ సిఫార్సులను ప్రభుత్వానికి అందజేయనున్నట్టు తెలిసింది. అయితే ఇవన్నీ వెంటనే అమలు చేయాలా.. లేదంటే మరింత అధ్యయనం తర్వాత తీసుకురావాలా.. అనే దానిపై రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు భూములకు సంబంధించి అసైన్డ్, ఇనాం, రక్షిత కౌలుదారు, ప్రభుత్వ భూములు ఇలా ఒక్కో కేటగిరీకి ఒక్కో విధంగా 100కు పైగా చట్టాలు అమల్లో ఉన్నాయి. ఇప్పుడు ఈ చట్టాలన్నింటినీ ఒకే గొడుగు



కిందకు తీసుకురావడంతో పాటు కాలం చెల్లిన చట్టాలకు చరమగీతం పాడటం, గజిబిజిగా ఉన్న చట్టాలను సులభతరం చేస్తూ కొత్త చట్టానికి రూపకల్పన చేయాలని ధరణి కమిటీ అభిప్రాయపడుతున్నది. ఈ మేరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు చేయనున్నట్టు తెలుస్తున్నది. ఈ క్రమంలో కేంద్రం తెచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను ప్రధానంగా ప్రస్తావించనుంది.

ధరణిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూనే, కొత్త రెవెన్యూ చట్టం అమలుతో పాటు రెవెన్యూ వ్యవస్థ ప్రక్షాళన దిశగా ఇప్పుడున్న ప్రభుత్వం అడుగులు వేస్తున్నది. ప్రస్తుతం అమల్లో ఉన్న రెవెన్యూ చట్టాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి కామన్‌రెవెన్యూ కోడ్ పేరుతో కొత్త చట్టం తీసుకురావడం ద్వారా భూసమస్యలకు చెక్ పెట్టవచ్చని ధరణి కమిటీ పేర్కొంటున్నది. ఉమ్మడి రాష్ట్రంలో 1999లో అప్పటి రెవెన్యూ మంత్రి దేవేందర్ గౌడ్ 196 చట్టాలను ఏకీకృతం చేస్తూ 'ఏపీ ల్యాండ్ రెవెన్యూ కోడ్'ను ప్రవేశపెట్టారు.

రాష్ట్రపతి ఆమోదం కోసం ఆ ఫైల్ ను ఢిల్లీకి పంపారు. కానీ ఆ తర్వాత ఆ ఫైలు మూలనపడ్డది. ఈ నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా 'తెలంగాణ కామన్ రెవెన్యూ కోడ్'ను ప్రవేశపెట్టాలని ధరణి కమిటీ భావిస్తున్నది. ఈ కోడ్ ద్వారా ఇబ్బడిముబ్బడిగా ఉన్న చట్టాల స్థానంలో ఒకే చట్టం అందుబాటులోకి రానుంది. పీఓటీ, ఇనాం, రక్షిత కౌలుదారు, భూఆక్రమణ, భూదురాక్రమణ, ఎల్‌టీఆర్, అసైన్డ్, సర్వే, హద్దులు.. ఇలా దేనికది కాకుండా ఏదైనా ఒక క్రమ పద్ధతిలో చేయాలని ధరణి కమిటీ ప్రతిపాదించనున్నట్టు తెలిసింది.

ది తెలంగాణ రైట్స్ ఇన్ ల్యాండ్ అండ్ పట్టాదార్ పాస్ బుక్ చట్టం-2020ను గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. అయితే ఇది తలాతోక లేకుండా ఉందని ధరణి కమిటీ సభ్యులు అంటున్నారు. ఈచట్టం ఆధారంగా ధరణిలో మార్పులకు శ్రీకారం చుట్టగా, సమస్యల పరిష్కారం సాధ్యం కాలేదు. ధరణి వల్ల ప్రభుత్వ, అసైన్డ్, దేవాదాయ, వక్ఫ్‌భూములతో పాటు రైతుల ల్యాండ్ రికార్డులు ఆగమయ్యాయి. సమస్యల పరిష్కారం అటుంచితే, కొత్త సమస్యలు ఎక్కువగా వచ్చాయి. దీంతో ధరణిలో అనేక రకాల మాడ్యుల్స్ పేరుతో గత మూడేండ్లుగా మార్పులు చేస్తూనే ఉన్నారు. అయినా ఫలితం ఉండటం లేదు. సీసీఎల్ఏ, సర్వే సెటిల్‌మెంట్, రిజిస్ట్రేషన్స్ తదితర డిపార్ట్‌మెంట్ల కింద ఉన్న ల్యాండ్స్‌వేటికవి సంబంధం లేకుండా ఉన్నాయి. పైగా ది తెలంగాణ రైట్స్ ఇన్ ల్యాండ్ అండ్ పట్టాదార్ పాస్ బుక్ చట్ట ప్రకారం ధరణిలో ఉన్న భూముల డేటాలో మార్పులకు ఎవరికి అధికారం ఇవ్వలేదు. ఇందులో ఎమ్మార్వోలను జాయింట్‌సబ్ రిజిస్ట్రార్‌లుగా చేర్చారు.

కొనుగోళ్లు, అమ్మకాలు, కోర్టు నుంచి వచ్చే ఆదేశాలతో మాత్రమే మార్పులు చేసేందుకు అధికారాలు ఇచ్చారు. ఇప్పటి వరకు ధరణిలో వివిధ సమస్యలకు వచ్చిన అప్లికేషన్లకు ఎమ్మార్వో రిపోర్ట్‌ఆధారంగా కలెక్టర్, సీసీఎల్ఏ వరకు వచ్చి అప్రూవల్‌తీసుకుంటున్నారు. ఇదంతా చట్టంలో లేకుండానే కేవలం సర్క్యులర్ ద్వారా చేసుకుంటూ వస్తున్నారు.

# జీవో నెం 317పై సమావేశం అయిన కేబినెట్ సబ్ కమిటీ



హైదరాబాద్, జూన్ 12 (తీన్మార్ న్యూస్): తెలంగాణలోని కొత్త జోన్లు, కొత్త జిల్లాలకు అనుగుణంగా ఉద్యోగుల సర్దుబాటు కోసం ఉద్దేశించిన జీవో నంబర్ 317పై ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేబినెట్ సబ్ కమిటీ బుధవారం సమావేశం అయింది. ఈ భేటీకి మంత్రులు దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్ తదితరులు ఆహజరయ్యారు. జీవో 317, జీవో 46పై ప్రధానంగా చర్చ జరగనున్నట్లు తెలుస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తీసుకొచ్చిన 317 జీవో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలకు కారణమైంది. ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయుల విధుల కేటాయింపుల్లో స్థానికత అనే అంశాన్నే మరిపోయిని సీనియార్టీకి పెద్దపీట వేశారంటూ ఉద్యోగులు అప్పట్లో రోడెక్కారు. తమ జిల్లాల్లో కాకుండా పరాయి జిల్లాల్లో విధులు నిర్వహించాల్సి వస్తుందంటూ నిరసన వ్యక్తం చేశారు. దీంతో కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యాక ఉద్యోగుల అభ్యంతరాల దృష్ట్యా మంత్రి దామోదర రాజనర్సింహ అధ్యక్షతన ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది. కేబినెట్ సబ్ కమిటీ చైర్మన్‌గా మంత్రి దామోదర, సభ్యులుగా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఉంటారు. 2021లో ఇచ్చిన జీవో 317, జీవో 46పై వివాదాలు, ఉద్యోగుల అభ్యంతరాలపై ఈ కమిటీ అధ్యయనం చేసి ప్రభుత్వానికి సిఫార్సులు చేయనుంది. కాగా ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా టీచర్ల బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఈ మేరకు సర్కార్ షెడ్యూల్ విడుదల చేసింది. అయితే జీవో 317 జీవోపై రంగారెడ్డి జిల్లాకు చెందిన టీచర్లు హైకోర్టును ఆశ్రయించడంతో ఆ జిల్లాలో మాత్రం బదిలీలు ఆగిపోయాయి. ఈ నేపథ్యంలో బుధవారం సమావేశమైన కేబినెట్ సబ్ కమిటీ ఎలాంటి డెసిషన్ తీసుకోబోతున్నది అనేది ఆసక్తిగా మారింది.

# రాష్ట్ర మంత్రులకు ల్యాండ్ క్రూయిజర్ కార్లు

**మొదటి పేజీ తరువాయి**

బుల్లెట్ ప్రూఫ్ తోపాటు శాటిలైట్ ఆధారిత టెక్నాలజీతో రూపుదిద్దుకున్న ఈ కార్లను మంత్రులకు కేటాయించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. గత ప్రభుత్వంలో కేసీఆర్ వాడిన కాన్వాయ్ వాహనాలకే రంగులు మార్చి ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి వాడుతుండటంతో ఈ వాహనాలను మంత్రులకు ఇవ్వాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఆయన కాన్వాయ్ కోసం రూ.66 కోట్లతో 22 ల్యాండ్ క్రూయిజర్ కార్లను కొన్నారు. వాటికి బుల్లెట్ ప్రూఫ్ తోపాటు, ఇతర టెక్నాలజీ సిస్టంని అమర్చే పనులు విజయవాడలోని త్రిహాయని ఇంజినీరింగ్ వర్క్ ప్రైవేట్ లిమిటెడ్ కు అప్పగించారు. టెక్నాలజీతో పాటు అన్ని హంగులతో రూపుదిద్దుకున్న ఆ కార్లను ఇప్పుడు రాష్ట్ర మంత్రులు ప్రయాణించేందుకు వాడనున్నారు. అసెంబ్లీ ఎన్నికలకంటే ముందే వాహనాలు సిద్ధమై తెలంగాణకి రావాల్సి ఉండగా పనుల్లో ఆలస్యం కారణంగా అవి విజయవాడలోనే ఉండిపోయాయి. అదనపు హంగుల పనులు పూర్తి కావడంతో త్వరలో కొత్త కార్లను విజయవాడ నుంచి హైదరాబాద్ తీసుకురానున్నారు. కొద్దిరోజుల క్రితమే కొత్త వాహనాలు హైదరాబాద్ కి రావాల్సి ఉన్నప్పటికీ పార్లమెంటు ఎన్నికల హడావిడి, కోడ్ కారణంగా వాటిని ఇక్కడికి తీసుకురాలేదు. ప్రస్తుతం కోడ్ ముగియడం, సాధారణ పరిస్థితులు నెలకొనడంతో త్వరలో ఆ కార్లను హైదరాబాద్ తీసుకువచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితమే నిఘా విభాగం అధికారులు విజయవాడ వెళ్లి కొత్త వాహనాల పనితీరును పరిశీలించి వచ్చారు.

# వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 88 ఎమ్మెల్యే సీట్లు సాధిస్తాం

**మొదటి పేజీ తరువాయి**

అనంతరం బండి ఏపీ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఏపీ బీజేపీ నేతలతో చర్చించారు. అనంతరం బండి మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణలో 88 ఎమ్మెల్యే సీట్లు సాధించి రాష్ట్రంలో బీజేపీని అధికారంలోకి తీసుకువస్తామని ధీమా వ్యక్తం చేశారు. రామ మందిరంపై కాంగ్రెస్ పార్టీ తప్పుడు ప్రచారం చేసిందని ఫైర్ అయ్యారు. ఎన్నికల్లో ఓటమిపై సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. కాగా, గతేడాది తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ 8 అసెంబ్లీ సీట్లు గెలిచిన సంగతి తెలిసిందే. ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లోనూ అధికార కాంగ్రెస్ పార్టీతో హోరాహోరీగా తలపడి బీజేపీ 8 ఎంపీ సీట్లను కైవసం చేసుకుంది.

# బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లా రెడ్డికి భారీ షాక్

**మొదటి పేజీ తరువాయి**



మల్లారెడ్డి మాత్రం దశాబ్ద కాలంగా అది తన భూమి అంటున్నారు. సర్వే నెంబర్ 82లో ఉన్న ల్యాండ్ పై 15 బాధితులు అభ్యంతరం తెలిపేసరికి తతంగం మొత్తం బయటకొచ్చింది. పూర్తి వివరాల్లోకి వెళ్తే హైదరాబాద్ లోని సుచిత్ర ఏరియాలో రూ. వందల కోట్లు విలువ చేసే 2 .10 ఎకరాల భూమిపై వివాదం నడుస్తుండగా, అది మొత్తం తనదేనంటూ మల్లారెడ్డి మే 18న అక్కడ హంగామా చేశారు. తన అల్లుడు రాజశేఖర్ రెడ్డి, అనుచరులతో కలిసి వెళ్లి వివాదాస్పద స్థలంలో ఉన్న ఫెన్సింగ్ ను తొలగించారు. అప్పటికే అక్కడ మరో వర్గం ఉండడంతో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మల్లారెడ్డి, రాజశేఖర్‌రెడ్డితో పాటు మరో వర్గానికి చెందినోళ్లను అదుపులోకి తీసుకున్నారు. కేసులు నమోదు చేశారు. రంగంలోకి రెవెన్యూ శాఖ దిగి విచారణ చేపట్టింది. రెవెన్యూ శాఖ చేసిన దర్యాప్తులో 33 గుంటల భూమి తనదికాదని తేలింది. దీంతో ల్యాండ్ పై ఉన్న మరో వర్గం ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మల్లారెడ్డిపై చర్య తీసకోవాలని ప్రభుత్వన్ని కోరుతున్నారు.

# సమాచార కమిషనర్ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

## ఈ నెల 29వ తేదీ వరకు అప్లికేషన్‌కు అవకాశం



హైదరాబాద్, జూన్ 12 (తీన్మార్ న్యూస్ ): సమాచార హక్కు(సహ) చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు సమాచార కమిషనర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధాన సమాచార కమిషనర్, సమాచార కమిషనర్ పోస్టులకు అర్హులైన వారు ఈ నెల 29వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు పత్రాలను %ష్ష్ష్.వత్రీఖఅస్త్రుఅఖ.-స్త్రశీఙ.ఱఅ, ౕఱఅ.ఎ.స్త్రశీఙ.ఱఅ% వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని, పూర్తి చేసిన దరఖాస్తు పత్రాలను రిజిస్టర్ పోస్టులో బీఆర్ అంబేద్కర్ సెక్రటేరియెట్ సీఎస్ కార్యాలయానికి పంపాలని చెప్పారు. గతేడాది జులైలో బీఆర్ఎస్ హయాంలో సమాచార కమిషనర్ పోస్టులకు ఇచ్చిన నోటిఫికేషన్ కు అప్లై చేసుకున్నవారు. కొత్తగా ఇప్పుడు మళ్లీ అప్లై చేసుకోవాల్సిన అవసరం లేదని సీఎస్ శాంతికుమారి స్పష్టం చేశారు.

# దోస్త్ కౌన్సెలింగ్ గడువు పొడిగింపు




తెలంగాణ బ్యూరో, జూన్ 12 (తీన్మార్ న్యూస్): డిగ్రీలో ప్రవేశాలకు సంబంధించిన దోస్త్ కౌన్సెలింగ్ గడువును పొడిగించారు. దోస్త్ ఫస్ట్ ఫేజ్‌లో సీట్లు పొందిన వారు సెల్ఫ్ రిపోర్టింగ్‌కు గడువు పెంచారు. రెండో విడత రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్ల నమోదుకు కూడా గడువు పొడిగించారు. తొలి విడత సెల్ఫ్ రిపోర్టింగ్ గడువును జూన్ 12 నుంచి 15వ తేదీ వరకు, రెండో విడత రిజిస్ట్రేషన్ గడువును జూన్ 13 నుంచి 15వ తేదీ వరకు పొడిగించారు. దోస్త్ ఫేజ్-2 వెబ్ ఆప్షన్ల నమోదు గడువు జూన్ 14 నుంచి 15కు పెంచారు.

# ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**ప్రతి పేదవాడికి ఉచిత విద్య అందించడమే ప్రభుత్వ ధ్యేయం**

**అన్ని విధాలుగా అభివృద్ధి చేసే భాధ్యత మాపైన ఉంది**

**తెలంగాణ రాష్ట్ర మంత్రి డాక్టర్ సీతక్క**



ఆసిఫాబాద్, జూన్ 12 (తీన్మార్ న్యూస్): బుధవారం ఆసిఫాబాద్ జిల్లా మోతుగూడలోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుంది అని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దం అని తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలు మరమ్మతులు చేశామని పేదలకు అందని ద్రాక్షగా ఉన్న ఉన్నతమైన విద్య అందించే భాధ్యత మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నారని రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే భాధ్యత మాపైన ఉందని మంత్రి డాక్టర్ సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు అన్నారు.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# ఇప్పటి వరకు ఓ లెక్క.. ఇక నుంచి మరో లెక్క

ఇప్పటి వరకు ఓ లెక్కా.. ఇకపై మరో లెక్క.. ఈ మూవీ డైలాగ్ ఇప్పుడు పర్ఫెక్ట్‌గా బీజేపీకి సూటవుతుంది. ఎందుకంటే ప్రజలు ఇచ్చిన తీర్పు దెబ్బకు.. బీజేపీ మెజార్టీ సాధించలేకపోయింది. దీంతో ఇప్పుడు టీడీపీ, జేడీయూ మద్దతు అత్యంత కీలకమైంది. మరి ఇకపై ఎన్డీఏ రూల్ ఎలా ఉండబోతుంది? ఎలాంటి మార్పులు ఉండబోతున్నాయి..? పాలన.. ఆర్థిక వ్యవస్థలో మార్పులు.. స్థితిగతుల మార్పులు.. ఇలా ప్రతి ఒక్క అంశంపై బీజేపీకి చాలా ప్రణాళికలు ఉన్నాయి.మోడీ థర్డ్ టర్మ్‌లో చాలా మార్పులు చేయాలని ఊహించుకున్నారు. దీని కోసమే బీజేపీకి 350 సీట్లు.. టోటల్‌గా ఎన్డీఏకు 400 సీట్లు ఇవ్వాలని దేశ ప్రజలను రిక్వెస్ట్ చేశారు. బట్ అనుకున్నది జరగలేదు.. బీజేపీ కౌంట్ 240 దగ్గరే ఆగింది. టోటల్‌గా ఎన్డీఏ లెక్క చూసుకుంటే 293 దగ్గరే ఆగిపోయింది. సొంతంగా మెజార్టీ లేదు.. ప్రభుత్వం నిలవడాలంటే టీడీపీ, జేడీయూ మద్ధతు తప్పదు. సో.. ఇకపై ఇకముందులా ఉండదు.. గత రెండు టర్మ్‌లో ఫుల్ మెజార్టీ ఉండటంతో బీజేపీ ఆడిందే ఆట పాడిందే పాటలా సాగింది. కానీ ఇకపై అలా ఉండబోదు.. ఇది మాత్రం పక్కా.మరి టీడీపీ, జేడీయూతో పొత్తు కీలకమవడం బీజేపీకి మేలా? చేటా? ఈ క్వశ్చన్‌కి ఇప్పుడే ఆన్సర్ చెప్పడం కాస్త కష్టం.. బట్.. బీజేపీ అత్యుత్సాహానికి మాత్రం బ్రేక్ పడటం ఖాయం.. ఈ ఐదేళ్లలో సంచలనాల జోలికి వెళ్లడం కుదరదు.. ఎందుకంటే ఏ నిర్ణయం తీసుకోవడానికి ముందు ఎన్డీఏ మిత్రపక్షాలతో చర్చించాల్సిందే.. అలా కాకుండా మొండిగా.. ఏకపక్షంగా ముందుకు వెళతామంటే కుదరదు. ఎందుకంటే ఈ రెండు పార్టీల మనోభావాలు ఏ మాత్రం దెబ్బతిన్నా.. మోడీ సర్కార్ మనుగడకే ఎసరు.. సో.. ఇకపై పరిగెత్తడం అటుంచి.. వేసే ప్రతి అడుగు ఆచి తూచి వేయాల్సి ఉంటుంది. మోడీ ఈ టర్మ్‌లో చాలా చేయాలనుకుంది. రాజ్యాంగంలో మార్పులు.. పీఓకేను స్వాధీనం చేసుకోవడం.. అందులో చాలా ముఖ్యమైనవి.. ఇవి జరగాలంటే 400 సీట్లు మాకు కావాలి అని ఎన్నికల ప్రచారంలో చెప్పారు బీజేపీ నేతలు.. బట్ జరగలేదు.. అంటే ఇప్పుడీ రెండు పనులు అటకెక్కినట్టే అనిపిస్తోంది. ఇక వన్ నేషన్.. వన్ ఎలక్షన్.. దీనిపై కూడా మోడీ సర్కార్ ఎలా ముందుకు వెళుతుంది అనేది చూడాలి.అయితే ఈ ఎన్నికలు ఏపీకి మాత్రం చాలా మంచి అవకాశాన్ని కల్పించాయి. ఎలా అంటారా? సింపుల్ బీజేపీకి ఫుల్ మెజార్టీ రాకపోవడం.. ఏపీలో టీడీపీకి ఎక్కువ సీట్లు గెలవడం.. అందుకే ఇప్పుడు ఔఆంలో చంద్రబాబు కింగ్ మేకర్ అయ్యారు. ఔఆంలో బీజేపీ తర్వాత అత్యధికంగా ఎంపీ సీట్లు గెలిచిన పార్టీ టీడీపీనే.. అందుకే చంద్రబాబు కుర్చీ మోడీ పక్కనే ఉంది.ఇకపై బీజేపీ సర్కార్ ఏ నిర్ణయం తీసుకోవాలన్న చంద్రబాబును సంప్రదించాల్సిందే.. అభిప్రాయాలు తీసుకోవాల్సిందే.. ఆయన సరే అంటే ముందుకు.. లేదంటే ఆయనను బుజ్జగించాల్సిందే.. నిజానికి చంద్రబాబుకున్న రాజకీయ అనుభవంతో కేంద్రంలో కీలకంగా వ్యవహరించే ఛాన్స్ ఉంది. ముఖ్యంగా రాష్ట్రపతి పదవికి ఎవరి పేరుని ప్రపోజ్ చేయాలి? కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన అవసరాలు ఏంటి? ఏపీకి ప్రత్యేక హోదా డిమాండ్.. రాష్ట్ర విభజన అంశాలు.. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, ప్రాజెక్టులు.. ఇవన్నీ సాధించుకునేందుకు చంద్రబాబుకు అంది వచ్చిన అవకాశం ఇది.అంతేకాదు కేంద్రప్రభుత్వంలో కీలకమైన శాఖలను చంద్రబాబు కోరే అవకాశం ఉంది. టు బీ ఫ్యాక్ట్ అవకాశం కాదు.. డిమాండ్ అనే చెప్పాలి. 3 నుంచి 5 శాఖలు కోరే ఛాన్స్ కనిపిస్తోంది. అయితే ఏ శాఖలు కేటాయిస్తారు? ఎన్ని కేబినెట్ పదవులు ఇస్తారు? ఎన్ని సహాయమంత్రి పదవులు కేటాయిస్తారు? అన్నదానిపై కొన్ని రోజుల్లో క్లారిటీ రానుంది. మొత్తంగా కేంద్రంలో ప్రభుత్వ ఏర్పాటులో టీడీపీది చాలా కీలకమైన పాత్ర..అటు నితీష్ కుమార్‌ది కూడా అదే పరిస్థితి.. బిహార్‌లో జేడీయూ 12 స్థానాల్లో గెలుపొందింది. ఎన్డీయే కూటమిలో అత్యధిక స్థానాలు గెలిచిన పార్టీలో జేడీయూది థర్డ్ ప్లేస్.. సో.. ఆయన కూడా చాలా కీలకంగా మారారు. అంతేకాదు నితీష్ కూడా బిహార్‌కు ప్రత్యేక హోదా డిమాండ్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఆయన కూడా ఇప్పటికే తన డిమాండ్ల లిస్ట్‌ను బీజేపీ పెద్దల ముందు ఉంచినట్టు తెలుస్తోంది..చంద్రబాబు కావొచ్చు.. నితీష్ కుమార్ కావొచ్చు..ఇప్పుడు వీరిద్దరు కింగ్ మేకర్స్.. ఇది వారికి అంది వచ్చిన అవకాశం. వారి రాష్ట్రాల అభివృద్ధికి దొరికిన ఓ బ్రహ్మాస్త్రం ఈ చాన్స్.. మరి దానిని ఎలా ఉపయోగించుకుంటారనేది చూడాలి. ఎట్ ది సేమ్ టైమ్.. బీజేపీకి మాత్రం కాస్త సెట్ బ్యాక్.. వారి భారీ ప్రణాళికలను పక్కన పెట్టి.. నార్మల్ పాలనపై దృష్టి పెట్టడం ఒక్కటే మిగిలి ఉంది.

# మంబాపూర్ ఉన్నత పాఠశాల అటెండర్ సాకలి రాములు మృతి

**- గత 26 సంవత్సరాలుగా నిస్సయంగా ఏమి ఆశించకుండా పాఠశాలకు అటెండర్ గా విధులు**

**- మంబాపూర్ లో నిరుపేద కుటుంబమైన రాములు కుటుంబాన్నికి ఆర్థిక సాయం**

**అందజేసిన పెద్దేముల్ ఎఫ్ఎస్సీఎస్ డైరెక్టర్ మంబాపూర్ ఎస్.నారాయన్ రెడ్డి**




పెద్దేముల్, జూన్ 12( తీన్మార్ న్యూస్): మండల పరిధిలోని మంబాపూర్ గ్రామానికి చెందిన ఉన్నత పాఠశాల అటెండర్ సాకాలి రాములు, మంబాపూర్ ఉన్నత పాఠశాల లో గత 26 సం" లుగా పనిస్తున్న రాములు మంబాపూర్ ఉన్నత పాఠశాలకు అటెండర్ పోస్టు ఇప్పటివరకు లేకపోవడం దాదాపు మంబపూర్ లో ఐదారు వందల మంది విద్యార్థులు విద్యను అభ్యాసిస్తుంటారు. మంబాపూర్ లో ఉన్నత పాఠశాల ప్రారంభమైన నాటి నుండి ఇప్పటివరకు అటెండర్ పోస్ట్ లేకపోవడం చాలా బాధాకరమైన విషయం కావున ఉన్నత అధికారులు ఇప్పటికైనా చర్యలు తీసుకొని రాములు కుటుంబానికి అటెండర్ పోస్ట్ ప్రకటించగలరని కుటుంబ సభ్యుల వినతి సాకాలి రాములు గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ నిన్న రాత్రి మరణించారు. ఈ విషయం తెలుసుకున్న నాటి ప్రధానోపాధ్యాయులు ఎస్ మహిపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు, శ్రీధర్, హరికృష్ణ, ఏం.జిలయ్య వచ్చి పరామర్శించి వారికి తోచిన ఆర్థిక సాయం అందించారు. అనంతరం మంబాపూర్ సాకలి రాములు మృతి చెందిన విషయం తెలుసుకొని ఎస్.నారాయణరెడ్డి మృతుని ఇంటికి వెళ్లి భార్య, కు తన వంతు ఆర్థిక సాయంగా రూ.5000/- రూపాయలను అందజేశారు. ఈ కార్యక్రమంలో, ఎండీ మైఫ్యూస్, కిరణ్ కుమార్, కిష్టప్ప, గిడ్డ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# నీరు పారేదెలా - నాలుగేళ్లుగా ఇదే తీరు

**- కెనాల్ కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు**

**- కంపచెట్లు జమ్ము పిచ్చి పిచ్చిమొక్కలతో కాలువ తెగిపోయే పరిస్థితి**

**- మురికి చెత్తాచెదారంతో నిండిన కెనాల్ కాలువలు**

**- అధికారుల నిర్లక్ష్యం - రైతులకు ఇబ్బందులు**

**- వేల ఎకరాల సాగుకు ఆధారమైన కాల్వలో వ్యర్థాలు**

**- పూడిక తీయించకపోవడంతో అధ్వానంగా కాలువలు**

**- ప్రధాన కాలువలే ఇలా - డిస్ట్రిబ్యూటరీ కాలువ ఎలా..?**

**- వెంటనే సంబంధిత అధికారులు నీరు అందేలా చూడాలి**





దేవరకద్ర ప్రతినిధి, జూన్ 12(తీన్మార్ న్యూస్): అన్నదాతలు సక్రమంగా తమ పొలాల్లో పంటలు పండించాలంటే కాలువల ద్వారా పొలాలకు నీళ్లు చేరాలి. అయితే జలాశయాల్లో నీరున్నా అధికారుల నిర్లక్ష్యంతో కెనాల్ కాలువలో జామ్ము, కంపచెట్లు నిండుగా కప్పి వేయడంతో పొలాలకు ప్రాజెక్టుల నుంచి నీరు వదిలితే ఆ నీరు పొలాలకు చేరే అవకాశం కనిపించడంలేదని రైతులు అందోళన చెందుతున్నారు. వనపర్తి జిల్లా మదనాపురం మండలం అజ్జకొల్లు గ్రామంలో సమీపంలో కెనాల్ కాలువలో మురికి నీళ్లతో, కంపచెట్లు, జమ్ము, పిచ్చిమొక్కలు, ప్లాస్టిక్ వ్యర్థాలతో కెనాల్ కాలువలో పూడుకుపోయిందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రామన్ పాడ్ ప్రాజెక్టు వచ్చే నీళ్లు మరియు చెరువు నీరు కెనాల్ కు వస్తుంటుందని, ఎప్పుటికప్పుడు శుభ్రం చేయకపోవడంతో నీరు రావడం లేదంటున్నారు. నీళ్లు ముందుకు వెళ్లగలేక తెగిపోయే పరిస్థితి వస్తుందని కాలువలో చెత్తాచెదారం తొలగించి సమస్యను పరిష్కరించాలని అజ్జకొల్లు గ్రామ ప్రజలు కోరుతున్నారు. కొద్ది రోజుల్లో వర్షాలు కురియనున్నందున సంబంధిత అధికారులు స్పందించి కాలువలో పెరిగిన చెట్లను, వ్యర్థాలను తొలగించాలని అంటున్నారు. చారిత్రాత్మకంగా పంట పొలాలకు నీటిని అందించే ప్రధాన కాలువలన్నీ చెత్తాచెదారాలతో నిండిపోయాయి. దీంతో అవి మురికి కాలువలను తలపిస్తున్నాయి. వీటిని బాగు చే యాలన్న ఆలోచన ఇరిగేషన్ అధికారులకు లేకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వేల ఎకరాల సాగుకు ఆధారమైన పంటకాల్వలో వ్యర్థాలు ఇలా ఒకటేంటి ఇదో డంపింగ్ యార్డులా తయారైంది. కాలువ కట్ట గట్టైనా చక్కగా ఉన్నాయా అంటే అదీలేదు. ఏపుగా పెరిగిన కంపచెట్లతో అస్తవ్యస్థంగా తయారయ్యాయి. కొన్నేళ్లుగా పూడిక తీయించకపోవడంతో కాల్వలు ఇలా కోల్పోతున్నాయి. ప్రధాన కాలువలే ఇలా ఉంటే ఇక డిస్ట్రిబ్యూటరీ కాలువల గురించి ప్రత్యేకంగా చెప్పేదేముంది. చాలాచోట్ల కాలువ తెగిపోయాయి.నాలుగేళ్లుగా అదే తీరు ఉంది అన్ని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పట్టించుకొని పంట కాలువలు శుభ్రం చేసి పంట పొలాలకు నీరు అందేలా చూడాలని అజ్జకొల్లు రైతులు కోరుతున్నారు.

# మెరుగైన విద్య బోధనతో పిల్లలకు ఉజ్వల భవిష్యత్తు

**- పాఠశాలల పున ప్రారంభోత్సవం లో పాలుగోన్నా ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి**





వనపర్తి ప్రతినిధి, జూన్ 12(తీన్మార్ న్యూస్): ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పెద్ద సంఖ్యలో చేర్పించాలని వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘారెడ్డి అన్నారు. నేడు పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా, వెలటూరు జెడ్పి హైస్కూల్లో, స్కూల్ లోకి వచ్చే విద్యార్థి, విద్యార్థులకు ఏమ్మెల్యే మేఘరెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఇంటింటికి వెళ్లి బడికి రాని విద్యార్థి విద్యార్థులను గుర్తించి, వారి వివరాలు సేకరించి వారి యొక్క తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ పాఠశాలలకు పంపే విధంగా అవగాహన కార్యక్రమం చేపట్టాలని ఎమ్మెల్యే టి.మేగారెడ్డి అన్నారు. పాఠశాలలో సదుపాయాల కల్పన, ఇంగ్లీష్ మీడియం బోధనపై అవగాహన కల్పించాలని, అంగన్వాడి కేంద్రాల్లో చదువుకుని అప్ గ్రేడ్ అవుతున్న ఐదు నుంచి ఆరు సంవత్సరాల వయసున్న చిన్నారులందరూ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. స్కూల్ భవనం, చిన్నచిన్న మరుమత్తులు చేయడంవల్ల ఎమ్మెల్యే రాకతో రీఓపెన్ చేయబడింది. స్కూళ్ల రీ ఓపెన్ రోజే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందించారు. జెడ్పిటిసి కె.రఘుపతి రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థి, విద్యార్థులకు అడ్మిషన్ ఫీజు లేదు. రెండు జతల యూనిఫామ్స్ ఉచితంగా ఇవ్వబడును. నాణ్యమైన మధ్యాహ్న భోజనం ఉచితం, మరియు నిరంతర నీటి సరఫరాతో ఆధునిక మరుగుదొడ్లు, అన్ని తరగతి గదులలో డిజిటల్ క్లాసులు, గ్రీన్ చాక్ బోర్డులు, సౌకర్యవంతంగా కూర్చోవడానికి అనువుగా ఏటవాలు బల్లలు. ఆరోగ్యం కోసం వ్యాయామం, ఆటలు, ప్రతి విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ, ప్రతి నెల విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి, విద్యార్థుల ప్రగతిపై సమీక్ష. చదువులో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు. ఇన్ని ప్రత్యేకతలు ఉన్నప్పుడు ప్రైవేట్ స్కూళ్లలో డబ్బులు వృధా చేసుకోరాదని జెడ్పిటిసి కె.రఘుపతి రెడ్డి అన్నారు. ఎంపీపీ టి.రఘు ప్రసాద్ మాట్లాడుతూ, ఈ విద్యా సంవత్సరం నుండి మీ పిల్లలను మన ప్రభుత్వం బడికి పంపించండి. బాలభారత పిల్లలను ఆరోగ్యంగా ఆనందంగా ఒత్తిడి లేకుండా చదువుకోనిద్దాం అని ఎమ్మెల్యే, ప్రభుత్వ పాఠశాలలో అనుభవం గల, ఉపాధ్యాయులు ఉంటారు, చదువుకు డోకా ఉండదు అని టి.రఘు ప్రసాద్ అన్నారు. ఈ కార్యక్రమంలో, ఎంపీపీ టి.రఘు ప్రసాద్, జడ్పిటిసి కె.రఘుపతి రెడ్డి, గ్రామ ప్రస్తుత సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి, పెద్దమందడి ప్రస్తుత సర్పంచ్ వెంకటస్వామి, మనిగిల్ల ప్రస్తుత సర్పంచ్ తిరుపతి రెడ్డి, తాసిల్దార్ వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ వివిఎస్.సద్గుణ, ఏఎంఓ మహానంది, సెక్టోరియటు యుగేందర్, మాజీ సర్పంచ్ కుర్వ బాల్ చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎం. జగదీశ్వర్ రెడ్డి, సి. వెంకటయ్య, నరాల విజయ్ కుమార్ (డీలర్), డిఎస్. మహేష్, సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ ఈ.శివ కుమార్, గుండెల ఆంజనేయులు, జి యల్. అనంతరెడ్డి, దిండు వివేకు సాగర్, జి యల్.మహేశ్వర్ రెడ్డి, పట్నం సత్యన్న, గ్రామ సెక్రెటరీ రాజు, ఎంఇఓ జయశంకర్, ఇన్చార్జి హెచ్ఎం.సురేష్, ఉపాధ్యాయులు శ్రీనివాస చారి, మునీరుద్దీన్, మహేష్, వెంకటనారాయణ, డి.రమేష్(వార్డ్ మెంబర్), ఉప్పరి రాంచంద్రయ్య, గొర్రె వెంకటన్న, మమ్మళ్ల శ్రీను(డీలర్) మమ్మల్ల లింగేష్, చందు రెడ్డి, ఆశా వర్కర్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కుర్రారం పాఠశాలలో అంబరాన్ని అంటిన పునః ప్రారంభ సంబరాలు







రాజాపేట, జూన్ 12(తీన్మార్ న్యూస్):!పాఠశాల పున: ప్రారంభం కార్యక్రమాన్ని బుధవారం రాజపేట మండలం కుర్రారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పచ్చని తోరణంలచే పాఠశాల మొత్తం అలంకరించారు. రంగురంగుల రంగవల్లులతో ప్రాంగణమంతా పండగ వాతావరణంలో నూతన పాఠ్య పుస్తకములు నోట్ పుస్తకములు విద్యార్థినీ విద్యార్థులకు అందజేసారు. ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యత గురించి పాఠశాలలో అమలవుతున్న వివిధ రకాలైన ప్రభుత్వ పథకాల గురించి నాణ్యమైన విద్య గురించి పాఠశాలలో అమలు అవుతున్న మధ్యాహ్న భోజనం ఉచిత రెండు జతల యూనిఫాం మొదలగు విషయాల గురించి ప్రధాన ఉపాధ్యాయులు బి పరమేష్ వివరించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నందా శ్రీలత, ఉపాధ్యాయులు కరుణ, ఎస్ రాజు, లక్ష్మీ సామ్రాజ్యం, ఈ.సుజాత, కే. కళ్యాణి, స్థానిక ప్రజాప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# హజ్ కమిటీ సభ్యులు షర్ఫోద్దీన్ ను సన్మానించిన మైనారిటీ నాయకులు షానూర్ బాబా



ఆలేరు టౌన్, జూన్ 12(తీన్మార్ న్యూస్): జిల్లాలోని గుండాల మండలం కి చెందిన మహమ్మద్ షర్ఫుద్దీన్ కి ఇటీవల తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులుగా నియామకమైన సందర్భంగా బుధవారం రోజున ఆలేరులో మైనార్టీ డెవలప్మెంట్ కమిటీ ఆఫీషియల్ సభ్యులు, సీనియర్ జర్నలిస్ట్ మొహమ్మద్ షానూర్ బాబా వారిని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు జహంగీర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదవాలి



**- మంచాల జడ్పిటిసి నిత్య నిరంజన్ రెడ్డి**

**- విద్యార్థులకు స్కూల్ డ్రెస్సులు, పాఠ్యపుస్తకాలు అందజేత**

మంచాల, జూన్ 12(తీన్మార్ న్యూస్): విద్యార్థులు కష్టపడి చదివి గ్రామానికి మంచి పేరు తేవాలని జెడ్పిటిసి నిత్య నిరంజన్ రెడ్డి ఆకాంక్షించారు. మంచాల మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల బాయ్స్, గర్ల్స్ హై స్కూల్, ప్రైమరీ స్కూళ్లలో పాఠ్యపుస్తకాలు, డ్రెస్సులు పంపిణీ కార్యక్రమానికి జడ్పిటిసి మర్రి నిత్య నిరంజన్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి విద్యార్థిని విద్యార్థులకు అందజేసారు. ఈ సందర్భంగా మంచాల మండల జడ్పిటిసి మాట్లాడుతూ విద్యార్థులందరూ శ్రద్ధతో కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని చదువుకుంటేనే మంచి భవిష్యత్తు ఉంటుందని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఏపిఎం శోభ, సీసీ జైపాల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నారాయణరెడ్డి, సుగంధ, ఝాన్సీ ఉపాధ్యాయులు, మంచాల కోఆప్షన్ సభ్యులు అశ్వాల బాలరాజ్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ( బాలికలు) వనపర్తి జిల్లా 2024- 25 విద్యా సంవత్సరం ప్రారంభోత్సవం

**- ముఖ్యఅతిథిగా హాజరైన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి**

వనపర్తి ప్రతినిధి, జూన్ 12(తీన్మార్ న్యూస్): వనపర్తి పట్టణంలో జిల్లా ఉన్నత పాఠశాల (బాలికలు) 2024 -25 విద్యా సంవత్సరం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి వనపర్తి జిల్లా కలెక్టర్, వనపర్తి ఆర్టీవో పాల్గొన్నారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి వనపర్తి జిల్లా కలెక్టర్ కి, వనపర్తి ఆర్డిఓ కి ముఖ్య అతిథులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) హెచ్ఎం ఉమాదేవి బొకేలు ఇచ్చి ఘనంగా స్వాగతం పలికారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో 2024 - 25 విద్యా సంవత్సరం ఈరోజు ప్రారంభమైనది కావున విద్యార్థిని విద్యార్థులకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రంలో మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థిని విద్యార్థులకు బుక్స్ నోట్ బుక్స్ స్కూల్ డ్రెస్సెస్ కావలసిన అన్ని వసతులు రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు అందజేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా 9.5 గ్రేడ్ తెచ్చుకున్న విద్యార్థులను వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి శాలువా కప్పి సన్మానం చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మన వనపర్తి పట్టణంలోనే ప్రభుత్వ పాఠశాలలో కాలేజీలో చదువుకున్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు ఎంతో ఉన్నత స్థాయికి ఎదిగారు సీఎం కి విద్యార్థులు అంటే చాలా ఇష్టం రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కావలసిన బుక్స్ కానీ, నోట్ బుక్స్ కానీ, స్కూల్ డ్రెస్ గాని, అన్ని సిద్ధం చేసి పాఠశాల యాజమాన్యానికి





అందించారు. విద్యార్థిని విద్యార్థులు అందరూ మంచిగా చదువుకొని మీ చదువుకున్న పాఠశాలకు మీ తల్లిదండ్రులకు పుట్టిన ఊరికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాల చదివే విద్యార్థులకు కావలసిన అన్ని వసతులు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. కావున విద్యార్థిని విద్యార్థులు మీరు కష్టపడి చదువుకొని కలెక్టర్లు కానీ డాక్టర్లు కానీ లాయర్లు కానీ, పొలిటిషియన్స్ కానీ, మీరు ఎంచుకున్న లక్ష్యం చేరుకోవాలని అన్నారు. చదువును కష్టంగా కాకుండా ఇష్టంగా చదువుకొని భవిష్యత్తులో మీరు ఎంచుకున్న గమ్యాన్ని చేరుకోవాలని ఉన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా 9.5 గ్రేడ్ తెచ్చుకున్న విద్యార్థిని విద్యార్థులకు అందరికీ ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాక మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి ఎంపీపీ కిచ్చా రెడ్డి, స్థానిక కౌన్సిలర్ చీర్ల సత్యం, చంద్రకళ ఎల్ఐసి కృష్ణ, జయసుధ, మధు గౌడ్, బ్రహ్మం చారి, సుమిత్ర, యాదగిరి, లక్ష్మీ, రవి యాదవ్, వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్తల కాకుల సతీష్, గోపాల్పేట్ మండల ఇన్చార్జి సత్యశీల రెడ్డి, రామ్ రెడ్డి తిరుపతి రెడ్డి, రేవల్లి మండల అధ్యక్షులు పర్వతాలు మాజీ కౌన్సిలర్ కృష్ణ బాబు, నందిమల్ల చంద్రమౌళి, వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ డి.వెంకటేష్, మాజీ కౌన్సిలర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు వేముల వీరేశం

నకిరేకల్ ప్రతినిధి, జూన్ 12(తీన్మార్ న్యూస్): నకిరేకల్ మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రైమరీ మరియు హైస్కూల్స్ లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో పాల్గోని ప్రభుత్వం తరపున ఉచితంగా విద్యార్థులకు యూనిఫామ్స్, నోట్ బుక్స్ అందించిన ఎమ్మెల్యే వీరేశం మరియు యంపీపి శ్రీదేవి గంగాధర్, అనంతరం వారు మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు పదవతరగతిలో ఉన్నత ప్రతిభచూపారని, ప్రభుత్వం కూడ విద్యపట్ల ప్రత్యేక శ్రద్ధచూపిస్తు విద్యార్థులు అనేక సౌకర్యాలు ఉచితంగా అందిస్తుందని వారు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ నాగయ్య, పిఎసిఎస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, మాజీసర్పంచ్ రాఘవరెడ్డి మరియు మండలఅధికారులు,




ఉపాధ్యాయ బృందాలు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమం లో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత (బాలుర) పాఠశాలను సందర్శన

**- చేసిన అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్**

వనపర్తి ప్రతినిధి, జూన్ 12(తీన్మార్ న్యూస్): జిల్లాలోని ప్రథమ పాఠశాల ఇదనని, వెంటనే తగినన్ని సౌకర్యాలు కల్పించాలని, ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నత అధికారులు తయారుచేసిన పాఠశాల ఇదని, గొప్ప గొప్పోళ్ళు చదివిన ఈ పాఠశాలను బాగు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను, ఉపాధ్యాయులను కలిసి పాఠశాలను పరిశీలించిన అనంతరం ఐక్యవేదిక అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, జిల్లాకే ఉన్న తెచ్చిన వనపర్తి ప్రభుత్వ పాఠశాల అని, ఇక్కడ చదివిన ఎంతోమంది విద్యార్థులు ముఖ్యమంత్రి స్థాయి నుండి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలయ్యారని, వివిధ ఉన్నత ఉద్యోగస్తులు, దేశ విదేశాలలో పనిచేస్తున్నారని, అలాంటి వారు చదివిన ఈ పాఠశాలలో చదివే పిల్లలకు సౌకర్యాలు సరిగా లేవని, ఎంతో ప్రతిష్టాత్మకంగా తెలంగాణ రాష్ట్రంలో మన ఊరు మనబడి కార్యక్రమాన్ని ప్రారంభించిన పాఠశాల ఇదేనని,

ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వచ్చి పాఠశాల బాగుకోసం కోటి రూపాయలు ప్రకటించారు. కానీ ఇంతవరకు



పూర్తిస్థాయిలో పనులు కాలేదని వెంటనే ఆ డబ్బులను వెచ్చించి పాఠశాల ను బాగు చేయాలని, జిల్లాలోని ఈ పెద్ద పాఠశాలను బాగు చేయకుంటే మిగతా పాఠశాలలను ఎలా బాగు చేస్తారని ఐక్యవేదిక ప్రశ్నిస్తుందని, ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఇదే పాఠశాలలో చదువుకున్నాడని, కనుక వెంటనే ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలను బాగు చేసి తగిన సౌకర్యాలు కల్పించాలని జిల్లాలోని పాఠశాలు అన్నిటిని వెంటనే బాగుపరిచి విద్యార్థులకు తగిన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ ని, ఎమ్మెల్యే ని కోరుతూ ఐక్యవేదిక తరపున సతీష్ యాదవ్ డిమాండ్ చేశారు.

# ఏపీ సీఎం చంద్రబాబు కు సంఘీభావం

**- వెల్టూరు గ్రామంలో టీడీపీ జెండా ఎగురవేసిన తెలుగు తమ్ముళ్లు**

వనపర్తి ప్రతినిధి, జూన్ 12(తీన్మార్ న్యూస్): బుధవారం రోజు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు మధ్యాహ్నం 11:27 నిమిషాలకు ప్రమాణ స్వీకారం చేయనున్న సందర్భంగా, పెద్దమందడి మండలం, వెలటూరు గ్రామంలో తెలుగుదేశం తమ్ముళు ,, పార్టీ సీనియర్ నాయకులు అభిమానులు, తెలుగుదేశం జెండా ఎగురవేసి, స్వీట్లు పంచుకుని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి పార్టీ సీనియర్ నేత పెద్ద శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, 14 ఏళ్ళు ముఖ్యమంత్రి, 15 ఏళ్లు ప్రతిపక్ష నేత, 28 ఏళ్లకే ఎమ్మెల్యే, 30 ఏళ్ల వయసులోనే మంత్రి, 45 ఏళ్లకే రాజకీయ ప్రస్థానం, స్ఫూర్తిదాయకం అని సంతోషం వ్యక్తం చేశారు. తన రాజకీయ జీవితమంతా సంఘర్షణల మయం. 52 రోజులు జైల్లో పెట్టిన తొనకని, బెనకని, దీశాలి నారా చంద్రబాబు నాయుడు ని మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు పెద్ద శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆంధ్రప్రదేశ్ సీఎం గా ప్రమాణస్వీకారం చేయుచున్న సందర్భంగా తెలుగు తమ్ముళు ,, వెంటూరు గ్రామంలో సంబరాలు చేసుకున్నారు. జాతీయ రాజకీయాల్లోనూ చంద్రబాబు నాయుడు ది కీలకపాత్ర అని, అమరావతి రూపశిల్పి, నవ్యాంధ్రకు సీఈవో, అంతర్జాతీయ స్థాయిలోనూ అపార గౌరవం నాలుగో సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయుచున్న ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు కి వెలటూర్ తెలుగు తమ్ముళు ,, ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భారతదేశానికి సరైన సమయంలో లభించిన, సరైన నాయకుడు బాబు నాయకత్వంలో, భారతీయులు కూడా అందనంత ఎత్తుకు ఎదిగారు అంటే దీనికి అంతటికి కారణం నారా చంద్రబాబునాయుడు అని అన్నారు. నేడు ప్రపంచంలో ఎక్కడికి వెళ్లిన భారతీయులు అత్యధిక తలసరి ఆదాయాన్ని అర్జిస్తున్నారు అంటే కారణం బాబే అని హర్షం వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో భారతీయులు గ్లోబల్ నేతలుగా మారగలరు అని తెలుగుదేశం నేత నారా చంద్రబాబునాయుడు అనడం సామాన్య విషయం కాదు. విచిత్ర ఏమిటంటే ప్రతిపక్షాలకి చంద్రబాబు నాయుడుని ఎదుర్కోలేకే, ఈవీఎంలపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నాయి. ఎన్నికల సమయంలో సుప్రీంకోర్టుకు వెళ్లి ఈవీఎం లను అడ్డుకోవాలని చూశాయి కానీ, వాళ్ళ ఆటలు సాగలేదని పెద్ద శ్రీనివాస్ రెడ్డి జోస్యం చెప్పారు. భారతదేశం టెక్నాలజీలో ముందడుగు వేస్తుంటే,



ప్రతిపక్షాలు ఇంకా 20వ శతాబ్దంలో ఉన్నారు. వారి ఆలోచన విధానం కూడా అలాగే ఉన్నది. ఇవాళ ఆంధ్ర ప్రదేశ్ పరిపాలనలో ఫలితాలు సాధించాలంటే టెక్నాలజీ అవసరమని బాబు చెప్పిన విషయం గుర్తు చేసుకున్నారు. గొర్రె వెంకటన్న మాట్లాడుతూ, రాజకీయాల్లో అహంకారం ఏప్పటికైనా పనికిరాదని, తెలుగు ప్రజలను నిరూపించిన రోజు అసెంబ్లీలో అగౌరపరిచారు. గౌరవం లేని సభలో నేను ఉ ఒడను మళ్లీ నేను తిరిగి అసెంబ్లీలో సీఎంగా అడుగు పెడతాను అన్న బాబు మాటలను తెలుగు తమ్ముళ్లు గుర్తు చేసుకున్నారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అన్న నందమూరి ఎన్ టి రామారావు రాజకీయ బాటలో నడుస్తున్న చంద్రబాబు నాయుడు గారికి, ఏపీ సీఎం గా ప్రమాణ స్వీకారం చేసినందుకు ధన్యవాదాలు తెలుపుతున్నానని గొర్రె వెంకటన్న ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో, పెద్దమందడి మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పెద్ద శ్రీనివాసరెడ్డి, గొర్రె వెంకటయ్య, దండు చిట్టి(అశోక్), కుర్వ శంకరన్న, గొల్ల మల్లన్న, షేరి యాదయ్య, ఆంజనేయులు గౌడ్, తమ్మళి వెంకట రాములు, పెంటయ్య, దయ్యాల నాగన్న, హోటల్ ఆనందు, తదితరులు పాల్గొన్నారు.

# మహేష్ డిజిటల్ స్టూడియో బుక్ సెంటర్ స్టేషనరీ & జిరాక్స్ ప్రారంభోత్సవం

**- పాల్గొన్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల**

వనపర్తి ప్రతినిధి, జూన్ 12(తీన్మార్ న్యూస్): అడ్డాకుల మండల కేంద్రంలో ఎస్బిఐ బ్యాంక్ ప్రక్కన, నూతన ప్రారంభోత్సవ కార్యక్రమం మహేష్ డిజిటల్ స్టూడియో బుక్ సెంటర్ స్టేషనరీ %ు% జిరాక్స్ షాప్ ను లాంఛనంగా మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రారంబించారు. ప్రో" మోటపోతుల మహేష్ యాదవ్ ని మాజీ ఎమ్మెల్యే ఆల శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా షాపు ప్రారంభోత్సవానికి విచ్చేసిన, దేవరకద్ర మార్చి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సింగిల్ విండో చైర్మన్ మద్దూరి జితేందర్ రెడ్డి, అడ్డాకుల మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు టి.శ్రీనివాస్ రెడ్డి, మండల కో ఆప్షన్ ఖాజా గోరి, అడ్డాకుల ఎంపిటీసీ రంగన్న గౌడ్, బలిదుపల్లి ఎంపిటిసి గణేష్, జాంగిర్ గోరి,



ఏలసరి బాలరాజు, రమేష్ గౌడ్, రంజిత్ కుమార్ గౌడు, ఎం.రాజేష్, దయాకర్, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, యువ నాయకులు, యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే సమాజంలో విప్లవత్మకమైన మార్పులు

**- జవహర్నగర్ కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్**

జవహర్ నగర్, జూన్ 12(తీన్మార్ న్యూస్): చదువుతోనే సమాజంలో విప్లవత్మకమైన మార్పులు సంభవిస్తాయని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ అన్నారు. జవహర్నగర్ కార్పొరేషన్లోని బుధవారం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు, యూనిఫామ్స్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కార్పొరేటర్ ప్రేమల శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని, ప్రభుత్వం పాఠశాలల్లో సకల వసతులు కల్పిస్తుందని



అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, నాయకులు ఉమర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ బడులను బలోపేతం చేద్దాం

**- మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్**

ఆత్మకూర్, జూన్ 12(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మున్సిపాలిటీ ఒకటవ వార్డు ఖానాపూర్ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఆత్మకూరు మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలు ప్రభుత్వ పాఠశాలకు వెళ్లి



మంచిగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని భవిష్యత్తులో మంచి విజయాలు సాధించాలని ప్రభుత్వ బడులను బలోపేతం



చేయాలని, ప్రభుత్వ బడుల్లో ఉచితంగా స్కూల్ విద్యార్థుల సంఖ్య పెంచేందుకు బలోపతం చేయాలని సూచించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫావ్ మరియు బుక్కులను పంపిణీ చేశారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ విజయభాస్కర్ రెడ్డి కమిషనర్ ఏ నాగరాజు, ఎంపీపీ బంగారు శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, వార్డ్ కౌన్సిలర్ చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసు.. ఛార్జిషీట్ దాఖలు చేసిన పోలీసులు

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేశారు. ఈ కేసుకు సంబంధించి మార్చి 10న ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసులు.. ఇప్పటి వరకు ప్రణీత్‌రావు, భుజంగరావు, తిరుపతన్న, రాధాకిషన్‌రావును అరెస్టు చేశారు. ఛార్జిషీట్‌లో ఆరుగురిని నిందితులుగా పేర్కొన్నారు. మరో వైపు అడిషినల్ ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్న నాంపల్లి కోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. రాజకీయ దురుద్దేశంతోనే అరెస్టు చేశారని, కేసులో సాక్ష్యాధారాలను కోర్టుకు సమర్పించలేదని పిటిషనర్ తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తెచ్చారు. ఛార్జిషీట్ దాఖలు చేసినప్పటికీ ఇంకా విచారించాల్సి ఉన్నందున నిందితులకు బెయిల్ మంజూరు చేయొద్దని పబ్లిక్ ప్రాసిక్యూటర్ (పీపీ) కోర్టును కోరారు. బెయిల్ పిటిషన్లపై వాదనలు పూర్తి కావడంతో బుధవారం తీర్పు వెల్లడించనున్నట్టు నాంపల్లి కోర్టు స్పష్టం చేసింది.



# సర్కారు భూములు కాబ్జా చేస్తే జైలుకే

**కాప్రా రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి**

జవహర్ నగర్, జూన్ 12(తీన్మార్ న్యూస్): సర్కారు భూముల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్నా మని, ఎలాంటి అక్రమ కట్టడాలైన నేలమట్టం చేస్తామని కాప్రా రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీలక్ష్మి హెచ్చరించారు. జవహర్ నగర్ కార్పొరేషన్లోని ప్రభుత్వ




భూముల్లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను బుధవారం రెవెన్యూ సిబ్బందితో కలిసి కూల్చివేశారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ భూముల్లో పేపర్పై అక్రమంగా లేఅవుట్లు వేస్తూ రాత్రికిరాత్రే హద్దురాళ్ళు నాటుతున్న కబ్జాదారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాసీరాం, రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ తదుపరి అధ్యక్షుడిగా పోటీ పడుతున్న అభ్యర్థులు



టెహ్రాన్ : ఇరాన్ తదుపరి అధ్యక్షుడుగా ఎవరు పోటీలో నిలవనున్నారనే అంశంపై సందిగ్ధత నెలకొంది. అధ్యక్ష పదవి కోసం పోటీ పడేందుకు ఆరుగురు అభ్యర్థులు ఆమోదం పొందారు. వీరంతా ఇరాన్ సుప్రీం నేత అయతుల్లా ఖమేనీ, దేశ రాజకీయ వ్యవస్థకు మద్దతుగా విశ్వాసంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇరాన్ సుప్రీం నేత తరువాత రెండవ అత్యంత శక్తివంతమైన స్థానంలో అధ్యక్షుడు ఉండనున్నారు. గాజాపై ఇజ్రాయిల్ యుద్ధంతో ఇరాన్‌లో ప్రాంతీయ సంక్షోభం నెలకొంది. మరోవైపు హిజాబ్ ధరించలేదంటూ నైతిక పోలీసుల కస్టడీలో మాహ్సా అమ్ని మరణించడంతో ఆందోళనలతో దేశం అట్టుడికింది. పోలీసులు, భద్రతా దళాలతో ఆందోళనలను అణచివేసేందుకు ప్రభుత్వం తీవ్రంగా యత్నించింది. వేలాది మందిని అదుపులోకి తీసుకుంది. గత నెల విమాన ప్రమాదంలో ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహీం రైసీ మరణించడంతో 2025లో జరగాల్సిన ఎన్నికలు జూన్ 28న నిర్వహించనున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. అధ్యక్ష పదవి కోసం పోటీ పడుతున్న అభ్యర్థులు పార్లమెంట్ స్పీకర్, టెహ్రాన్ మాజీ మేయర్ మొహమ్మద్ బఘర్ ఘలీబఫ్ అధ్యక్ష పదవి కోసం పోటీపడుతున్నారు. ఆయన మాజీ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కాప్స్ (ఐఆర్‌జిసి) ఎయిర్ ఫోర్స్ కమాండర్‌గా పనిచేశారు. ఎక్సెపెండెన్సీ డిస్క్రిమెంట్ కౌన్సిల్ మెంబర్, న్యూక్లియర్ నెగొటేటర్ మాజీ చీఫ్ సయీద్ జలీల్ రెండవ అభ్యర్థిగా ఉన్నారు. టెహ్రాన్ మేయర్ అలిరెజా జకానీ, పార్లమెంట్ మెంబర్ మసౌద్ పెజెష్కియాన్, మాజీ అంతర్గత, న్యాయ మంత్రి ముస్తఫా, ఇరాన్ ఫౌండేషన్ హెడ్ అమిర్ హుస్సేన్ ఘజిజాదే హషేమీలు అభ్యర్థులుగా ఉన్నారు.

ఎన్నికల అధికారులు నిర్దేశించిన వ్యవధిలో అభ్యర్థులు తమ పత్రాలను సమర్పించిన తర్వాత వారందరినీ గార్డియన్ కౌన్సిల్ పరిశీలిస్తుంది. ఎవరు పోటీ చేయవచ్చనే దానిపై తుది నిర్ణయం తీసుకుంటుంది. ఇరాన్‌లో గణనీయమైన అధికారాలను కలిగిన 12 మంది సభ్యులతో కూడిన కమిటీని గార్డియన్ కౌన్సిల్‌గా వ్యవహరిస్తారు.

# చైన్ స్నాచింగ్ చేసిన నలుగురు నిందితుల అరెస్టు..




ఆర్మూర్ : చైను స్నాచింగ్లు చేస్తున్న నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జి బస్వారెడ్డి తెలిపారు. పట్టణ ఎసిపి కార్యాలయం ఎందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి 63 మోర్తాడ్ మండలంలోని దొన కల్ గ్రామ ఎక్స్ రోడ్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకొని వీరి వద్దనుండి 15.7 తులాల బంగారం ,ఒక పల్సర్ బైక్ ,ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మంచిర్యాల జిల్లా లక్షెటి పేట చంచల్గూడా కు చెందిన కారు మెకానిక్ గా పని చేసే అబ్దుల్ సాజిద్ ,ఇదే గ్రామానికి చెందిన పాతూరి తరుణ్ ,జిల్లాలోని డిచ్పల్లికి చెందిన బోయర్ శేఖర్ ,జిల్లా కేంద్రంలోని మిర్చి కాంపౌండ్ కు చెందిన సాయికుమార్ అనే నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వీరు జిల్లాలోని మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ గ్రామంలో, మోపాల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంజర్ గ్రామంలో, బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిట్టాపూర్ ఆలూర్ మండలంలోని దేగాం గ్రామంలో ,లక్ష్మణ్ చందా పోలీస్ స్టేషన్ పరిధిలోని పిచారా ,జన్నారం స్టేషన్ పరిధిలోని కాలమడుగు గ్రామాలలో చైన్ స్నాచింగ్లు చేసినట్టు తెలిపారు. ఇట్టి నేరస్తులను పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన మోర్తాడ్ ఎస్సై జి అనిల్ రెడ్డి, పిసి లు సురేష్ నారాయణ, కమ్మర్ పెల్లి పిసి నవీన్ చంద్రాలను జిల్లా సిపి అభినందించినట్టు తెలిపారు ..ఈ విలేకరుల సమావేశంలో భీమ్గల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎన్ శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్టర్ లో సంతకం విధులకు డుమ్మా

## - గాడి తప్పిన మండల పరిషత్ పాలన..




నసురుల్లాబాద్ : నాయకుల, జిల్లా ఉన్నత అధికారుల అండతో కొందరు అధికారులు అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారు. విధులకు రాకుండానే వచ్చినట్లు రిజిస్టర్ లో సంతకం పెట్టిన ఓ పెద్ద సారు%ా% కామారెడ్డి జిల్లా బాన్సువాడ డివిజన్ పరిధిలోని బీర్కూర్ మండల్ పరిషత్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న సూపర్ డెంట్ మాజీ ఇన్ ఛార్జ్ ఎంపీడీఓ బాను ప్రకాష్ విధులకు రాకుండానే డ్యూటీ రిజిస్టర్లు సంతకాలు పెట్టినా వైనం.. బీర్కూర్ సూపర్డెంట్ భాను ప్రకాష్ మే నెలలో 16 వరకు ఎన్నికల విధుల్లో భాగంగా పని చేశారు. 17న విధులకు హాజరై, ఆరోగ్యం బాగాలేదని చెప్పి మే మాసంలోని 18.నుంచి 21 వరకు సెలవు పెట్టారు. దీనికి ప్రస్తుత ఎంపీడీఓ భారతి అనుమతి ఇచ్చారు. 22 సాయత్రం బీర్కూర్ ఎంపీడీవో కార్యాలయం కు నవతెలంగాణ రిపోర్టర్ వెళ్ళగా అక్కడ సుపర్ డెంట్, లేక పోవడంతో అక్కడ ఉన్న సిబ్బంది సూపర్ డెంట్ రాలేదని వివరణ ఇచ్చారు. మే మాసంలో 23న సెలవుపై వెళ్లారు. ఇన్ ఛార్జ్ ఎంపీడీఓ బాను ప్రకాష్ విధులు నిర్వహించారు. దీనితో సెలవు పెట్టిన చిట్టి చిప్పి 18.నుంచి 22 వరకు సంతకాలు పెట్టారు. విధులకు డుమ్మా కొట్టి డ్యూటీ లో ఉన్నట్లు గా హజర్ రిజిష్టర్ లో సంతకాలు పెట్టడంతో స్థానికులు అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. పని చేయకుండా సంతకాలు పెట్టి, విధులకు డుమ్మకొట్టే అధికారులతో మండలంలో మండల పాలన, గ్రామ పంచాయతీ పాలన గాడి తప్పుడంతో ప్రజలకు సేవలు అందక అనేక ఇబ్బందులు పడుతున్నారని పలువురు చర్చించు కుంటున్నారు. పని చేసే చోటనే తోటి ఉద్యోగుల పట్ల వ్యవహరించిన తీరు తోటి ఉద్యోగులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఒక బాధ్యత గల ఇంత పెద్ద కార్యాలయం కు ఓ పెద్ద అధికారి సెలవు పెత్తి , విధులకు రాకుండానే డ్యూటీ రిజిస్టర్ లో సంతకాలు పెట్టడం ఏమిటని పలువురు ఉన్నత అధికారులకు ప్రశ్నిస్తున్నారు. జిల్లా సిఈఓ చందర్ ను పోన్ ద్వారా వివరణ కోరగా మిటింగ్ లో ఉన్నట్లు తెలిపారు.

# అగ్నిపథ్ స్కీంలో మార్పులు...

న్యూఢిల్లీ: ఎన్డీఏ పక్షాల డిమాండ్ల నేపథ్యంలో అగ్నిపథ్ స్కీమ్‌లో భారీమార్పులు చేసే దిశంగా కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం నాలుగేళ్లు ఉన్న సర్వీసును 7-8 ఏళ్లకు పెంచనుందని, వారిలో 60-70 శాతం మందిని పర్మినెంట్ చేయనున్నట్లు తెలుస్తోంది. టెక్నికల్ గ్రేడ్‌లలో ప్రవేశాలకు వయోపరిమితిని 23 సంవత్సరాలకు పెంచనుంది. ప్రమాదాల్లో అవయవాలు కోల్పోయినవారికి భారీ పరిహారం ఇవ్వడం, దేశసేవలో చనిపోయినవారి కుటుంబాలకు భత్యం తదితర అంశాల గురించి యోచిస్తున్నట్లు సమాచారం. త్రివిధ దళాల్లో నియామకాల కోసం కేంద్ర ప్రభుత్వం 'అగ్నిపథ్' స్కీమ్‌ను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ఈ పథకం కింద ఎంపికైనవారిని 'అగ్నివీర్లు'గా పిలుస్తున్నారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం.. ఈ పథకం కింద ఎంపిక చేసిన యువతలో 25 శాతం మందినే నాలుగేళ్ల తర్వాత ఆర్మీలో పర్మినెంట్ చేస్తున్నారు. అయితే దీనిని 60 నుంచి 70 శాతంకు పెంచాలనే ప్రతిపాదనలు ఇప్పటికే కేంద్రానికి అందాయి. అంతేకాకుండా.. సాంకేతిక నేపథ్యం ఉన్న యువకులను చేర్చుకోవడం, గరిష్ట వయోపరిమితిని 23 సంవత్సరాలకు పెంచాలనే ప్రతిపాదన కూడా ఉంది. భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ మేరకు ప్రతిపాదనలు వచ్చినట్టుగా తెలుస్తోంది. 2026 నాటికి దాదాపు 1.75 లక్షల మంది యువకులు 'అగ్నిపథ్' పథకం కింద త్రివిధ దళాల్లో చేరే అవకాశముందని అంచనా వేస్తున్నారు. అగ్నిపథ్ పథకం కింద 17.5 - 21 సంవత్సరాల మధ్య వయసు ఉన్న అభ్యర్థులను 'అగ్నివీర్' పోస్టులకు ఎంపికచేస్తున్నారు. అయితే సాంకేతిక నేపథ్యం ఉన్న అభ్యర్థుల విషయంలో గరిష్ట రిక్రూట్‌మెంట్ వయసు 21 ఏళ్లలోపు పరిమితిని సడలించే అవకాశాలు ఉన్నాయని బలగాలు అభిప్రాయపడుతున్నాయి. గరిష్ట వయోపరిమితిని సవరించడం.. దానిని 23 సంవత్సరాలకు పెంచడంపై ప్రధానంగా చర్చ జరుగుతోంది. కేంద్రంలో ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వ కొలువుదీరిన నేపథ్యంలో.. అప్పుడే మిత్రపక్షాల నుంచి డిమాండ్లు మొదలయ్యాయి. ఈ మేరకు దేశవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారిన 'అగ్నివీర్' పథకాన్ని సమీక్షించాల్సిందేనని ఎన్డీయే మిత్రపక్షం జేడీయూ కోరింది. త్రివిధ దళాల్లో సైనిక నియామకాల కోసం రెండేళ్ల కిందట కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పథకమే 'అగ్నిపథ్'. అయితే నాలుగేళ్ల కాలపరిమితితో ఉండే ఈ సర్వీసు అంశంపై అప్పట్లోనే తీవ్ర దుమారం రేగింది. దేశవ్యాప్తంగా నిరసనజ్వాలలు చెలరేగాయి. ప్రతిపక్షాలు సైతం ఈ పథకంపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేశాయి. అయినప్పటికీ.. అగ్నివీర్ పథకం ద్వారా అగ్నివీర్‌లను ఎంపిక చేసే ప్రక్రియను కేంద్రం యథావిధిగా కొనసాగించింది. ఇండియా కూటమిలో ప్రధానపార్టీగా కొనసాగుతున్న సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ సైతం అగ్నివీర్ పథకాన్ని రద్దు చేయాల్సిందేననే గళం బలంగా వినిపిస్తున్నారు. ప్రభుత్వం ఆ తప్పిదాన్ని ఒప్పుకుని.. వెంటనే దానిని రద్దు చేయాలని కోరుతున్నారాయన. భారత ఆర్మీ మాజీ చీఫ్ జనరల్ వీకే సింగ్ అగ్నిపథ్ పథకానికి మార్పులు చేయాల్సిన అవసరం ఉందని ఇటీవల అభిప్రాయపడిన సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం అమలవుతున్న అగ్నివీర్/అగ్నిపథ్ నియామక పథకంలో అవసరమైతే మార్పులు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఈ ఏడాది మార్చిలో ఒక ప్రకటన చేశారు. తాజాగా సంకీర్ణ ప్రభుత్వం ఏర్పడటంతో మిత్రపక్షాల ఒత్తిడిమేరకు ప్రభుత్వం మార్పులకు ముందడుగు వేసినట్లు తెలుస్తోంది.

# కూల్ కూల్ గా.. హాయిగా...

హైదరాబాద్: నైరుతి రుతుపవనాల రాకతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. గత రెండు రోజుల నుంచి ఎండల తీవ్రత తగ్గింది. ఈసారి ఎండల తీవ్రత అధికంగా ఉంది. అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 46 డిగ్రీల నుంచి యాభై డిగ్రీల వరకూ కొన్ని చోట్ల ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. బయటకు రావడానికి కూడా భయపడిపోయారు. ప్రయాణాలను కూడా ఎండల తీవ్రత కారణంగా వాయిదా వేసుకున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎండల తీవ్రత ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఏప్రిల్ నెలలో ఎండలు దంచి కొట్టాయి. మార్చి నుంచే ఎండల తీవ్రత ప్రారంభమయింది. ఒక్క ఎండలు మాత్రమే కాదు.. వడగాలుల తీవ్రత కూడా ఎక్కువగా ఉండటంతో ప్రజలు అల్లాడి పోయారు. ఇంట్లో ఉన్నా ఉక్కపోతతో సక్రమంగా నిద్రకూడా కరవయింది. ఇక ఏసీ, ఫ్యాన్లు నిరంతరం ఆన్ లో ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. విద్యుత్తు బిల్లులు గత రెండు నెలల నుంచి తడచి మోపెడయ్యాయి. అయినా సరే ఈ ఎండల నుంచి బయటపడతామా? అన్న ఆందోళన ప్రతి ఒక్కరిలోనూ అనిపించింది. రోహిణికార్తెలో ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని భావించారు. ఎండల తీవ్రతకు వడదెబ్బ తగిలిఅనేక మంది మరణించారు. అయితే ఈసారి రుతుపవనాలు ముందుగానే ప్రవేశించడంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలోనూ వాతావరణం మారింది. ఎండల తీవ్రత నుంచి చల్లటి వాతావరణానికి మారడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అయితే ఒక్కసారిగా వాతావరణంలో వచ్చిన మార్పులు కారణంగా అనేక వ్యాధులు వస్తాయని ప్రజలు జాగ్రత్తగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతానికి వాతావరణం ఆహ్లాదకరంగా మారడంతో ప్రజలు కూడా బయటకు వస్తున్నారు. ఈసారి వర్షాలు కూడా ఎక్కువగా పడతాయని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. మరో రెండు రోజులు పాటు వర్షాలు పడతాయని వాతావరణ శాఖ తెలిపింది. కొన్ని జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

# ఎన్ కౌంటర్లతో ఏజెన్సీలో భయం.. భయం...

వరంగల్: తెలంగాణ ఛత్తీస్గడ్ రాష్ట్రాల సరిహద్దు ములుగు జిల్లా ఏజెన్సీలో టెన్షన్ వాతావరణం నెలకొంది. మావోయిస్టు పార్టీ మందు పాతరలు దడ పుట్టిస్తున్నాయి. ఇప్పటికే మందుపాతర పేలి ఓ వ్యక్తి చనిపోగా.. వరుసగా మావోయిస్టుల మందుపాతరలు పోలీసులు వెలికితీసి నిర్వీర్యం చేయడంతో స్థానికులు తీవ్ర భయాందోళన చెందుతున్నారు. ఎక్కడ.. ఎప్పుడు ఇలాంటి పేలుడు వార్త వినాల్సివస్తుందో.. ఆ బాంబులు ఎవరిని బలి తీసుకుంటాయో అని హడలెత్తిపోతున్నారు. పోలీసులు ? మావోయిస్టుల మధ్య ఆధిపత్య పోరులో సామాన్యులు నలిగి పోతున్నారు. మావోయిస్టుల ఉనికే లేకుండా చేయడం కోసం పోలీసులు అస్త్రశస్త్రాలతో అడవులను జల్లెడ పడుతున్నారు. మరోవైపు పోలీసులను మట్టు పెట్టడం కోసం మావోయిస్టులు అమర్చిన బూబిట్రాప్స్ ఇప్పుడు జనం గుండెల్లో గుబులు పుట్టిస్తున్నాయి.ములుగు జిల్లా ఏజెన్సీలోని వాజేడు, వెంకటాపురం మండలాల్లో క్షణక్షణం టెన్షన్ వాతావరణం నెలకొంటుంది. ఈనెల 3వ తేదీన కొంగాల గుట్టపై మావోయిస్టులు అమర్చిన ట్రాప్ బుజీ పేలి యేసు అనే వ్యక్తి ప్రాణాలు కోల్పోయాడు. ఆ తర్వాత మావోయిస్టులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి ఇప్పటికి గ్రామాల్లో నిరసనలు కంటిన్యూ అవుతున్నాయి . మరోవైపు మావోయిస్టులు కూడా మందు పాతర పేలుళ్లపై లేఖవిడుదల చేశారు. తమ దెన్నులను కనిపెట్టడం కోసం ఇన్ ఫార్మర్లను అడవిలోకి పంపి పోలీసులే వారి చావుకు కారణం అవుతున్నారని మావోయిస్టులు లేఖలో పేర్కొన్నారు. మందుపాతర పేలు చనిపోయిన ఏసు కూడా పోలీసుల డైరెక్షన్లోనే అడవిలోకి వచ్చి మందు పాతరలకు బలయ్యడని లేఖ విడుదల చేశారు. అంతేకాదు ఈ ప్రాంతంలో చాలా మందు పాతరలు ఉన్నాయని మా ఆత్మరక్షణ కోసం మందుపాతరలు అమర్చామని మావోయిస్టులు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మందు పాతరలు ఏజెన్సీ ప్రజలు ఆడలెత్తిపోయేలా చేస్తున్నాయి. ఎప్పుడు.. ఎక్కడ ఇలాంటి పేలుడు వార్త వినాల్సి వస్తుందో..! ఆ పేలుళ్లు ఎవరిని బలి తీసుకుంటాయో అని ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. అయితే మందు పాతరలను నిర్వీర్యం చేయడం కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు రంగంలోకి దిగాయి. ఇటు రహదారుల వెంట అమర్చిన మందు పాతరలతో పాటు అడవుల్లో అమర్చిన మందు పాతరాలను కూడా వరుసగా నిర్వీర్యం చేస్తున్నారు. మూడు రోజుల క్రితం జగన్నాధపురం గ్రామ సమీపంలోని చలిమెల అడవుల్లో ఒక ల్యాండ్ మైన్ నిర్వీర్యం చేశారు. తాజాగా జగన్నాథపురం గ్రామ శివారులో రహదారి పక్కనే మరో మందుపాతర గుర్తించి నిర్వీర్యం చేశారు. ఆ ప్రాంతమంతా బాంబ్ డిస్పోస్ స్క్వాడ్ ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని జిల్లా ఎస్పీ సూచిస్తున్నారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో అమాయక ప్రజల ప్రాణాలకు ముప్పు తేవద్దని హెచ్చరిస్తున్నారు.

# ధర్మపురికి ఆశాభంగం

నిజామాబాద్: మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే.. ఆయన కూతురు.. ప్రస్తుత బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను 2019 లోక్‌సభ ఎన్నికల్లో నిజాబాబాద్‌లో ఓడించి సంచలనం సృష్టించాడు ధర్మపురి అరవింద్. పసుపు బోర్డు తెస్తానని బాండు పేపర్ రాసి ఇచ్చి.. కాస్త ఆలస్యంగా అయినే బోర్డు సాధించాడు. ఇదే 2024 లోక్‌సభ ఎన్నికల్లోనూ అరవింద్‌ను మళ్లీ నిజామాబాద్ ఎంపీగా గెలిపించింది. బీసీ సామాజిక వర్గానికి చెందిన నేత అయిన అరవింద్.. రెండోసారి ఎంపీగా గెలిస్తే తనకు మంత్రి పదవి వస్తుందని ఆశించాడు. అందుకే 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపు కోసం పెద్దగా కష్టపడలేదు. ఎంపీగా గెలవడంపైనే దృష్టిపెట్టారు. ఈ క్రమంలో నిజామాబాద్ ఓటర్లు గెలిపించి పార్లమెంటుకు పంపిచారు. కానీ, కేంద్ర మంత్రి కావాలన్న అరవింద్ ఆశ మాత్రం నెరవేరలేదుతనను ఎంపీగా గెలిపిస్తే కేంద్ర మంత్రి అవుతానని అర్వింద్ ఎన్నికల సమయంలో ప్రచారం చేసుకున్నారు. ఈసారి తనను గెలిపిస్తే మంత్రిగా తిరిగి వస్తానని చెప్పుకున్నారు. ఇది కూడా ఆయన విజయానికి దోహదపడింది. అయితే సామాజిక కోణం కలిసి వచ్చినా.. విధేయత విషయంలో సంజయ్‌తో పోల్చుకుంటే వెనుకపడ్డాడు.

అయితే బండికి ఇప్పటికే జాతీయ కార్యదర్శి పదవి ఉన్నందున మంత్రి పదవి ఖాయమనుకున్నాడు. కానీ, మరో బీసీ నేత ఈటల ఉన్నా కొత్తగా పార్టీలోకి వచ్చినందున తనకే ఛాన్స్ దక్కుతుందని ఆశపడ్డాడుబీసీ కోటాతో సంజయ్, లక్ష్మణ్, అరవింద్, ఈటల రాజేందర్ వంటి కీలక నేతలు ఉన్నా.. డీకే ఆరుణ, కిషన్‌రెడ్డి, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి కూడా మంత్రి పదవి ఆశించారు. కానీ, అధిష్టానం మాత్రం సంజయ్‌వైపే మొగ్గు చూపింది. పార్టీ అధ్యక్షుడిగా 8 ఎంపీ సీట్లు గెలిపించిన కిషన్‌రెడ్డి, తెలంగాణలో పార్టీని బలోపేతం చేసి 8 ఎమ్మెల్యేలు గెలిచేలా చేసిన సంజయ్‌కు మంత్రి పదవులు ఇవ్వాలని నిర్ణయించింది. దీంతో ఆరవింద్ ఆశలకు గండి పడింది.

# ఆగస్టు 15 నాటికి రుణమాఫీ పూర్తి చేయాలి

హైదరాబాద్: తెలంగాణలో రుణమాఫీకి చర్యలు ప్రారంభమయ్యాయి. ఆగస్టు 15 నాటి కల్లా రుణమాఫీ చేయాల్సిందేనంటూ అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీని కోసం స్పష్టమైన ప్రణాళిక రూపొందించాలని సూచించారు. వ్యవసాయ, సహకార శాఖాధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన... రుణమాఫీ అంశంపై ఎక్కువ చర్చించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో రుణమాపీ కీలక పాత్ర పోషించింది. అందుకే ఆ హామీ అమలుపై సీఎం రేవంత్ కసరత్తు చేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికల వేళ దీనిపై రాజకీయ దుమారం రేగింది. ఎన్నికల ముందు చేయాలని ప్రతిపక్షాలు పట్టుబడితే... ఆగస్టు నాటికి రుణమాఫీ చేస్తామంటూ ప్రభుత్వం నుంచి సమాధానం వచ్చింది. అప్పటి లోపు చేయకుంటే రాజీనామాలకు సిద్ధపడాలని బీఆర్ఎస్ సవాల్ చేసింది. దీన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న రేవంత్ రెడ్డి... సవాల్ స్వీకరిస్తున్నట్టు ప్రకటించారు. అందుకే ఎలాగైనా ఆగస్టు 15 లోపు రుణమాఫీ చేసేయాలన్న కృతనిశ్చయంతో ఉన్నారు. ఎన్నికల్లో విజయం సాధిస్తే రెండు లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేస్తామంటు అసెంబ్లీ ఎలక్షన్స్‌లో కాంగ్రెస్ ప్రచారం చేసింది. అందుకే 2 లక్షల రుణం తీసుకున్న రైతుల జాబితాను సిద్ధం చేయాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. బ్యాంకర్ల నుంచి వివరాలు తీసుకొని అర్హులను గుర్తించాలన్నారు. బ్యాంకుల్లోనే కాకుండా పీఏసీఎస్‌ల నుంచి కూడా రుణాలు తీసుకున్న రైతుల సమాచారం ప్రభుత్వం వద్ద ఉండాలని సూచించారు. వివరాలు వచ్చిన తర్వాత రుణామాఫీ విధివిధానాలు, అర్హతలు, పంపిణీ వివరాలు అన్నింటిపై స్పష్టమైన సమాచారంతో మరోసారి సమావేశం కావాలని సూచించారు రేవంత్. ఎట్టి పరిస్థితుల్లో కూడా ఆగస్టు 15 నాటికి రుణమాఫీ చేసి తీరాల్సిందేనంటూ స్పష్టం చేశారు. ఒకేసారి అందరికీ రుణమాఫీ కష్టమవుతుందని అధికారులు చెప్పడంతో ప్రత్యామ్నాయ మార్గాలను కూడా చూడాలని చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు ఎంత మంది అర్హులు ఉంటారు... ఎంత రుణాలు తీసుకొని ఉంటారనే సమాచారం ఇంకా బ్యాంకుల నుంచి రాలేదని అధికారులు వివరించారు. వీలైనంత త్వరగా సమాచారాన్ని తెప్పించి ప్రక్రియను ప్రారంభించాలని ఆదేశించారు.

# విద్యుత్ కార్మికుల సమస్యలు పరిష్కరించండి

## - డిస్కంల సీఎమ్‌డీలకు టీఎస్‌యూఈఈయూ వినతిపత్రాలు



హైదరాబాద్: రాష్ట్రంలోని విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డిస్కంల ఉన్నతాధికారులకు తెలంగాణ స్టేట్ యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ (టీఎస్‌యూఈఈయూ) నాయకులు వినతిపత్రాలు సమర్పించారు. తెలంగాణ రాష్ట్ర దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్ఎస్పీడీసీఎల్) సీఎమ్‌డీ ముషారఫ్‌కు యూనియన్ ప్రధాన కార్యదర్శి వీ గోవర్ధన్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ జే ప్రసాదరాజు తదితరులు వినతిపత్రం ఇచ్చారు. ఉత్తర ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎస్ఎన్పీడీసీఎల్) సీఎమ్‌డీ వరుణ్‌రెడ్డికి యూనియన్ అధ్యక్షులు కే ఈశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్ స్వామి, డిప్యూటీ జనరల్ సెక్రటరీ బీ వెంకట్ రాజు, ఉపాధ్యక్షులు నాగేశ్వర్‌రావు, కంపెనీ అధ్యక్ష కార్యదర్శులు ఆంజనేయులు, ఎమ్ ప్రసాద్, నాయకులు కే రమేష్, శ్రీనివాస్, కే అనిల్ కుమార్, ఆర్ శ్రీనివాస్, వర్మ, గణేష్, ఉదరు తదితరులు వినతిపత్రం ఇచ్చారు. ఆర్టిజన్, అన్‌మెన్, పీస్‌రేట్, సెక్యూరిటీ గార్డు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఒకే సర్వీస్ రూల్స్ అమలు చేయాలనీ, ఆర్టిజన్ కార్మికులకు విద్యార్హతల్ని బట్టి పదోన్నతులు ఇచ్చి, రెగ్యులర్ పోస్టులకు కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేశారు. గృహజ్యోతి పథకం వల్ల ఉపాధి కోల్పోయిన బిల్ కలెక్టర్లకు ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనాలు ఇవ్వాలనీ, అన్‌మ్యాన్ వ్యవస్థను రద్దు చేయాలనీ, సెక్యూరిటీ గార్డులు, వాచ్ అండ్ వార్డ్ కార్మికులను ఆర్టిజన్లుగా గుర్తించాలని కోరారు. వీరికి సంబంధించి 26 డిమాండ్లు, రెగ్యులర్ ఉద్యోగులకు చెందిన 18 సమస్యల్ని ఆ వినతిపత్రాల్లో పేర్కొన్నారు. నిర్ణీత గడువులోపు సమస్యలు పరిష్కరించేలా కృషి చేయాలని కోరారు.

# ప్రకృతి సంపదను కొల్లగొడుతున్న మట్టి మాఫియాలు

**పెద్దపల్లి జిల్లాలో జోరుగా మట్టి దందా, పట్టించుకోని సంబంధించిన అధికారులు**

**ఇటుక బట్టీల పై టాస్క్ ఫోర్స్ దాడులు చేయాలి**

**మట్టి దందాకు పాల్పడుతున్న మాఫియా పై పిడి యాక్ట్ అమలు చేయాలని**

**ఎద్దపల్లి జిల్లా కలెక్టరు.ని కోరిన మద్దెల దినేష్**



గోదావరిఖని: పెద్దపల్లి జిల్లాలోని పలు చెరువుల్లోఅక్రమ మట్టి దందా జోరుగా సాగుతున్నదని,మట్టి మాఫియా మంథని, రామగుండం నియోజకవర్గాల్లోని చెరువులపై పడిందని, రాజకీయ అండదండలతో చెరువులను దక్కించుకున్న ఇటుక బట్టీల యజమానులు అనుమతులకు మించి మట్టి తీసిచెరువులను కొల్లగొడుతున్నారని ఫైట్ ఫర్ బెటర్ సొసైటి ఆధ్యక్షులు.మద్దెల దినేష్. సోమవారంపెద్దపల్లి జిల్లా కలెక్టర్.కు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా ఆయనమద్దెల దినేష్. మాట్లాడుతూఎక్కడికక్కడే సంబంధిత అధికారులను మచ్చిక చేసుకొని ముడుపులు ఆశపెట్టి దందాను యథేచ్ఛగా సాగిస్తున్నట్లు అనేకఆరోపణలు ఉన్నాయని ఆయన ఆరోపించారు. ఎలాంటి వే బిల్లులులేకుండా చెరువుల నుంచినేరుగా మట్టిని ఇటుక బట్టీలకు తరలిస్తున్నారు. నిబంధనలను తుంగలో తొక్కి, ప్రభుత్వ ఆదాయానికి పెద్ద ఎత్తున గండి కొడుతూ మట్టిని తరలించుకుపోతున్నారు. ఎవరు అధికారంలో ఉంటే వారిని మచ్చిక చేసుకుంటూ ఇటుక బట్టీల యజమానులు తమ వ్యాపారాన్ని, మట్టి దందాను మూడు పువ్వులు ఆరుకాయలుగానడిపించుకుంటున్నారు. ప్రభుత్వానికి పన్నుల రూపేణా చెల్లించాల్సిన సొమ్మును చెల్లించకుండా పెద్దఎత్తున ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు.జిల్లాలో 160కి పైగా ఇటుక బట్టీలు ఉన్నాయని.జిల్లాలోకేంద్రంలోని పెద్దపల్లి, రాఘవాపూర్, రంగంపల్లి, రామగిరి, కమాన్పూర్, రామగుండం, ధర్మారం, సుల్తానాబాద్, కాట్నపల్లి, తదితర ప్రాంతాల్లో 160కి పైగా ఇటుక బట్టీలు ఉన్నాయన్నారు.ఈబట్టీల ద్వారాప్రతిఏటా కోట్ల రూపాయల వ్యాపారం సాగుతున్నదని,ఇక్కడి నుంచి హైదరాబాద్, వరంగల్, మంచిర్యాల, తదితర ప్రాంతాలకు ఇక్కడి నుంచి ఇటుక సరఫరాఅవుతూ ఉంటుందన్నారు.ఇటుక తయారీకి అవసరమయ్యే చెరువుల్లో లభించే నల్ల రేగడి మట్టిని ప్రతి ఏటా వేసవి కాలంలో రాజకీయ పార్టీల అండదండలతో తరలించుకు పోతున్నారు.ఇటుక బట్టీల యజమానుల పేరిట గానీ, ఇతరుల పేరిట గాని అనుమతులు తీసుకుని కొంత మొత్తంలో రాయల్టీ, సీనరేజీ చెల్లించి పెద్ద ఎత్తున మట్టిని తరలించుకుపోతున్నారన్నారు. ఇటుక బట్టీల యజమానులు కొందరుతమకు అవసరమయ్యే మట్టిని తీసుకోవడంతో పాటు ఇతరులకు మట్టిని అమ్ముకుని లక్షలాధి రూపాయలు ఆర్జిస్తున్నారు. గౌరెడ్డిపేటకు చెందిన ఎన్‌బీసీ ఇటుక బట్టీల యజమాని కమాన్‌పూర్ మండలం జూలపల్లి చెరువులో మట్టితరలింపునకు అనుమతులు తీసుకున్నారని, మొదట 6 వేలు,ఆ తర్వాత 2 వేల టన్నుల మట్టి తరలింపునకు ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించారు. కానీ రాత్రింభవళ్లు అనేక లారీల ద్వారా ఎలాంటి వే బిల్లులు లేకుండా 15 వేల టన్నులకు పైగా మట్టిని తరలించారన్నారు. అలాగే రామగుండం మండలం అల్లూరు చెరువు మట్టిని తరలించుకునేందుకు మియాపూర్‌కు చెందిన ఒకరు అనుమతులు తీసుకుని 2 నుంచి 4 వేల టన్నులకు రాయల్టీ చెల్లించి అడ్డగోలుగా మట్టిని తరలించారన్నారు. ఈ రెండు చెరువుల నుంచి అక్రమంగా మట్టిని తరలిస్తున్న లారీలను ఆయా గ్రామాల ప్రజలుసంబంధితఅధికారులకు పట్టించినప్పటికీ వారిపై ఎలాంటి చర్యలు లేవు. మంథని మండలంలోని బిట్టు పల్లిచెరువులో మట్టితవ్వకాల కోసంఅనుమతులుపొందగా, గ్రామస్తుల ఫిర్యాదుతో అను మతులను రద్దు చేశారు. ఆ తర్వాత వారం రోజులకు మళ్లీ అనుమతులు ఇచ్చారు.10 వేల టన్నుల మట్టి కోసం రాయల్టీచెల్లించినప్పటికీ, నిబంధనలకు విరుద్ధంగా మట్టిని తరలిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయన్నారు.ముర్మూరు.చెరువుపై కన్నువేశారు,శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోనీళ్లుఅడుగంటడంతో ముంపునకు గురైన ముర్మూరు గ్రామంతో పాటు చెరువు తేలింది.దీంతో అక్రమార్కుల కన్ను చెరువుపై పడింది. అనుకున్నదే తడవుగా 60 వేల క్యూబిక్ మీటర్ల మట్టి కోసం పెద్దపల్లి మండలంలోగల ఏఎస్ఆర్ బ్రిక్స్ యజమాని ఏ శ్రీనివాస్, ఎస్‌హెచ్ఆర్ బ్రిక్స్ యజమాని ఏ సౌందర్య పేరిట అనుమతులు పొందారు. విడతల వారీగా ఏఎస్ఆర్ 14,500, ఎస్‌హెచ్ఆర్ 15,500 మెట్రిక్ టన్నుల మట్టికి ప్రభుత్వానికి రాయల్టీ చెల్లించారు. ఈ చెరువులో పది భారీ ఎక్స్‌కవేటర్లు, ప్రొక్లెయిన్లు, 50కి పైగా లారీలను పెట్టి చెరువు నుంచి ఒక్కో లారీలో 30 నుంచి 40 టన్నులకు పైగా మట్టిని చెరువుకు సమీపంలోగల ప్రభుత్వ స్థలంలో డంప్ చేస్తున్నారు. ఆ మట్టి పరిమాణం తెలియకుండా ఉండేందుకు పది వరకు బ్లేడ్ ట్రాక్టర్లు పెట్టి నేర్పించి తొక్కిస్తున్నారు. ఎవరన్న అధికారులు వచ్చిన ఆ డంప్‌నుతనిఖీచేసినాకూడా కొలతలకు దొరకుండా ఉండేందుకు మట్టిని నేర్పుతున్నారు.మట్టి తవ్వకాలపై సంబంధిత నీటి పారుదలశాఖాధికారుల పర్యవేక్షణ కరువయ్యిందన్నారు వాస్తవానికి నీటి పారుదల శాఖాధికారులు ఆయా చెరువుల్లో ఎంత లోతు పరిమాణంలో మట్టి తీసుకోవాలో పరిశీలించి అనుమతి ఇవ్వాలి. గనులు, భూగర్భ శాఖకు రాయల్టీ చెల్లించిన తర్వాత వే బిల్స్ జారీ చేయాల్సి ఉంటుంది. కానీ ఆ నిబంధనలను పక్కన పెట్టి మొత్తం బాధ్యతను కేవలం నీటి పారుదల శాఖకు మాత్రమే అప్పగించారు. దీంతో సదరు అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారు. ఓవర్‌లోడ్‌తో వాహనాలు వెళుతున్నా కూడా రవాణా శాఖాధికారులు ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ వ్యవహారంలో సంబంధిత అధికారులకు ముడుపులు ముడుతున్నాయనే ఆరోపణలు ఉన్నారు. ఆయా గ్రామాల ప్రజలు మట్టి లారీలను పట్టుకుని అధికారులకు అప్పగించినా కూడా కేసులు నమోదు చేయడం లేదు. పెద్దపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో రాత్రివేళల్లో అక్రమంగా కొందరు ఇటుక బట్టీల యజమానులు తరలించుకుపోతున్నా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా ఈ వ్యవహారంపై కలెక్టర్ విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారన్నారు.ముఖ్యంగా ఇటుకబట్టిల యాజమాన్యాల పై టాస్క్ ఫోర్స్ దాడులు చేసి వారిని కఠినంగా శిక్షించాలి. ప్రకృతి సంపదను కొల్లకొడుతున్న వారి పై పిడి యాక్ట్ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆయన కోరారు.

## రుద్రారం గ్రామంలో దొంగల బీభత్సం

సంగారెడ్డి: సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు మండలం రుద్రారం గ్రామంలో దొంగల బీభత్సం సృష్టించారు. గ్రామంలోని శివాలయం, పక్కనగల రెండు షాపులలో మరియు ఒక ఇంట్లో దొంగతనం, ఒక బైక్ ను చోరీ చేసారు. ఆలయం లో గల హుండీలో నగదు, బంగారం, ఒక షాపులో లక్ష రూపాయల నగదు, మరొక షాపులో టీవీని దొంగలు ఎత్తుకెళ్లారు. పటాన్ చెరువు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సీసీ కెమెరాలను పరిశీలిస్తున్నారు.

## బస్సులు లేవని మహిళల ఆందోళన

తాండూరు: ప్రతిరోజు 20 నిమిషాల వ్యవధిలో ఒక్కో బస్సు నడిపిస్తున్న క్రమంలో ఒక్కసారిగా ఐదు గంటల పాటు బస్సులు లేకపోవడంతో మహిళా ప్రయాణికులు స్వచ్ఛందంగా రోడ్డుపై ఆందోళన చేశారు. వికారాబాద్ జిల్లా తాండూరు బస్ డిపో నుండి నిత్యం మహబూబ్ నగర్ వెళ్లెందుకు ప్రతి 20 నిమిషాల కు ఒక బస్సు ప్రయాణికులను తీసుకువెళ్తుంది. సోమవారం మధ్యాహ్నం 2 గంటల నుండి 6 గంటల వరకు ఒక్క బస్సు కూడా మహబూబ్ నగర్ వెళ్లేందుకు ఒక్క బస్సు కూడా లేకపోవడంతో మహిళా ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపైకి ఎక్కి నిరసన తెలిపారు. సుమారు 20 నిమిషాల పాటు ఆందోళనచేశారు. పోలీసులు విషయం తెలుసుకొని మహిళలను సముదాయించారు.

## రాష్ట్రాలకు పన్నులు పంపిణీ

ఢిల్లీ, 1,39,750 కోట్ల పన్నులను కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు పంపిణీ చేసింది. అత్యధికంగా ఉత్తర ప్రదేశ్ కి 25,066.88 కోట్లు, బిహార్ కు 14056.12 కోట్లు, మధ్య ప్రదేశ్ కు 10,970.44కోట్లు, పశ్చిమ బెంగాల్ కు 10,513.46 కోట్లు విడుదల అయ్యాయి. ఇక ఏపీకి 5655.72 కోట్లు విడుదలవగా, తెలంగాణకు 2937.58 కోట్లు మంజూరు అయ్యాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రాలకు ఇప్పటివరకు 2,79,500 కోట్లు పంపిణీ చేసినట్లు కేంద్రం తెలిపింది.

# ద్వితియశ్రేణులు... కిం కర్తవ్యం

హైదరాబాద్: బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కు ప్రస్తుతం కష్టకాలం దాపురించింది. అసెంబ్లీ ఎన్నికల తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కనీస పోటీ ఇవ్వలేని పరిస్థితికి దిగజారారు. దాదాపు ఎనిమిది లోక్ సభ సీట్లలో డిపాజిట్లు కోల్పోవడం అంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. పదేళ్లు ఏకచ్ఛత్రాధిపత్యంతో తెలంగాణలో తిరుగులేని రాజకీయ శక్తిగా మారిన బీఆర్ఎస్ నేతలకు ఇప్పుడు ప్రజలలో తిరగలేని పరిస్థితి ఏర్పడిందని సొంత పార్టీ నేతలే తలలు పట్టుకునే పరిస్థితి ఏర్పడింది. ఏ ప్రాంతీయ సమస్యలను నెత్తికెత్తుకుని సెంటిమెంట్ గా తెలంగాణలో పదేళ్ల అధికారం దక్కించుకుందో అదే సెంటిమెంట్ పులిమీద స్వారీలా తయారయింది. ప్రాంతీయ పార్టీని జాతీయ స్థాయిలో తీసుకెళదామనే కేసీఆర్ ఆలోచనే ఆ పార్టీ పతనానికి నాంది అయింది. టీఆర్ఎస్ గా ఉన్నంతకాలం ఆ పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. బీఆర్ఎస్ గా మార్చేసరికి ఆ పార్టీ అస్థిత్వాన్ని కోల్పోయే పరిస్థితికి వచ్చింది అని రాజకీయ పండితులు చెబుతున్న మాట.లోక్ సభ ఎన్నికల్లో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఆధిక్యతలను చూస్తే.. కాంగ్రెస్ పార్టీ తన స్థానాలు కొన్ని మారినా మొత్తంగా 64 సీట్లలో ఆధిక్యాన్ని చూపించుకుంది. బీజేపీ ఏకంగా 58 అసెంబ్లీ సెగ్మెంట్లలో ఆధిక్యాన్నిచూపించింది. మజ్లిస్ పార్టీ తన ఏడు సెగ్మెంట్లలో ఆధిక్యాన్ని నిలుపుకుంది. నాంపల్లిలో మాత్రం.. వెనుకబడింది. అక్కడ కాంగ్రెస్ ది ఆధిపత్యం అయింది. బీఆర్ఎస్ కు మాత్రం మూడు సెగ్మెంట్లలోనే ఆధిక్యం వచ్చింది.నవంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ 39సీట్లను సాధించుకుంది. కాంగ్రెస్ మిత్రపక్షంతో కలిసి అరవై ఐదు గోల్చుకోగా.. బీజేపీ ఎనిమిది దగ్గర ఆగిపోయింది. ఇదంతా బీఆర్ఎస్ నేత అనాలోచిత చర్య వలనే చేజేతులారా పార్టీని పాతాళానికి నెట్టినట్లయిందని అంటున్నారు. బీఆర్ఎస్ ఓటు బ్యాంకును బీజేపీకి త్యాగం చేయడం వలనే ఈ పరిస్థితి దాపురించింది. నేనే బీఆర్ఎస్ లీడర్ ని అయితే భవిష్యత్ పై ఖచ్చితంగా ఆందోళన చెందుతానని ఎన్నికల ముందు ప్రశాంత్ కిషోర్ చెప్పారు. పరోక్షంగా బీజేపీని బలోపేతం చేయడానికే కేసీఆర్ డిసైడ్ అయినట్లు కనిపిస్తోంది. అందుకోసం తన బిడ్డ లాంటి ప్రాంతీయ పార్టీని బలిపశువును చేయడానికి కేసీఆర్ ఏ మాత్రం ఆలోచించకుండా అడ్డగోలు నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. కనీసం గెలుపు గుర్రాలపై ఫోకస్ పెట్టకుండా ఓడిపోతారని ముందే తెలిసిన నేతలను బీజేపీ బలంగా ఉన్న చోట్ల నిలబెట్టడం చూస్తే ఆ పార్టీ భవిష్యత్తులో బీజేపీతో అంటకాగడం ఖాయంగా కనిపిస్తోందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.పార్టీలో ఉన్న ద్వితీయ శ్రేణి నేతలు, కార్యకర్తలు ఏ పార్టీలోకి వెళితే తమ భవిష్యత్తు బాగుంటుందా అని ఆలోచనలో పడినట్లు తెలుస్తోంది. ఎందుకంటే ప్రస్తుతానికి తెలంగాణలో ఏ ప్రాంతీయ పార్టీ లేకుండా పోయింది. బీఆర్ఎస్ ను కూడా ప్రాంతీయ పార్టీ అనడానికి వీలు లేకుండా కేసీఆర్ మార్చేశారు. ఇప్పుడు తెలంగాణలో ఉన్నది కేవలం జాతీయ పార్టీలే. అందునా అధికారంలో ఉన్న కాంగ్రెస్ రోజురోజుకూ బలపడుతోంది. ఇటీవల జరిగిన ఎన్నికలలో మోదీకి ముచ్చెమటలు పట్టించే పరిస్థితికి తెచ్చింది కాంగ్రెస్. రాహుల్ గాంధీ సైతం కూటమిలో హీరోగా ఎదుగుతున్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో దాదాపు కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చే దిశగా రాహుల్ గాంధీ ఎదుగుతున్నారు. ఇక ప్రతిపక్ష నేతగా ప్రస్తుత బీజేపీ ప్రభుత్వాన్ని నిలదీసే ప్రజా నేత పాత్ర వహించబోతున్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ ను వీడి వేరే పార్టీలోకి వెళదామనుకునే నేతలంతా కాంగ్రెస్ వైపే మొగ్గ చూపుతున్నట్లు సమాచారంబీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తమ రాజకీయ భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లడం ఒక్కటే మార్గంగా కనిపిస్తోంది.నమ్ముకున్న బీఆర్ఎస్ పార్టీ సున్నా స్థితికి వచ్చింది. బీజేపీ కూడా మెల్లిగా డౌన్ ఫాల్ అవుతూ వస్తోంది. ఈ పార్టీలతో పోల్చుకుంటే రైజింగ్ స్థితిలో ఉన్నది కేవలం కాంగ్రెస్ పార్టీయే అని బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు భావిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికలలో అయోధ్యలోనే బీజేపీ ఓడిపోవడం, మతాన్ని నమ్ముకుని ఉత్తర ప్రదేశ్ లో చేసిన బీజేపీ ప్రచారం బెడిసికొట్టడంతో బీజేపీ అగ్ర నేతలే ఆలోచనలో పడ్డారు. అలాగే వారణాసిలో 2019లో ఐదు లక్షలకు పైగా మెజార్టీ వచ్చిన మోదీకి ఈసారి లక్షకు పైగా మాత్రమే రావడం చూస్తుంటే ఇవన్నీ బీజేపీకి వ్యతిరేకతాంశాలే. బీఆర్ఎస్‌కు పోటీగా రెండు జాతీయ పార్టీలు ఉన్నాయి. ఒకటి రాష్ట్రంలో అధికారంలో ఉంది. మరొకటి కేంద్రంలో అధికారంలో ఉంది. ఓడిపోయి నిస్సహాయ స్థితిలో ఉన్న పార్టీ రెండు జాతీయ పార్టీలతో పోరాడటం అంటే.. కేసీఆర్ కు.. బీఆర్ఎస్‌కు అంత తేలిక కాదు. అందుకే భిన్నమైన రాజకీయం చేయ బోయి నలిగిపోయారు. బీజేపీ లక్ష్యం ప్రాంతీయపార్టీల్ని అమాంతం మింగేయడం. తెలంగాణలో అలాంటి చాన్స్ ఉందని మోదీ, షాలకు తెలుసు. ఇలాంటి సందర్భంలో ఎలా వ్యవహరించాలో వారికి బాగా తెలుసు. ఈ రాజకీయాల్లో వారు మాస్టర్లు. అందుకే బీఆర్ఎస్ ఉనికి ప్రశ్నార్థకంగా మారింది. కేసీఆర్.. తెలంగాణ ఉద్యమాన్ని అద్భుతంగా నడిపించారు. రాష్ట్రంలో రెండే పార్టీలు ఉంటే ఏమీ చేయకపోయినా అధికారపార్టీపై కోపంతో ప్రతిపక్షంకి ఓట్లేస్తారు. కానీ మూడు పార్టీలు ఉంటే ప్రజలకు ప్రత్యామ్నాయం ఉన్నట్లే. బీఆర్ఎస్ ఈ లాజిక్ ను అర్థం చేసుకుని కష్టపడాల్సి ఉంది.

## బస్సు ఢీ కొని ఒకరు మృతి



**- మరొకరి పరిస్థితి విషమం**

అక్కన్నపేట: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో ఆర్టీసీ అద్దె బస్సు ఢీకొని ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. మృతురాలి బంధువులు ప్రమాదం జరిగిన స్థలంలో బైటాయించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ప్రత్యక్ష సాక్షులు, పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. అక్కన్నపేట మండలం పంతులు తండాకు చెందిన కరెంటోతూ కవిత, స్వరూప, రాజు కూలీ పని కోసం సోమవారం బైకుపై వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఆర్టీసీ అద్దె బస్సు ఢకొట్టింది. ఈ ప్రమాదంలో కవిత (34) అక్కడికక్కడే మృతి చెందింది. రాజు, స్వరూపలకు తీవ్ర గాయాలయ్యాయి. ఇందులో స్వరూప పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. అనంతరం మృతురాలి తరపు బంధువులంతా రోడ్డుపై బైటాయించి వారి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదుకోవాలని వారు కోరారు. ఈ క్రమంలో ఆర్టీసీ అద్దె బస్సుల యూనియన్ నాయకులు మృతురాలి అంత్యక్రియల కోసం రూ.50 వేలు కుటుంబసభ్యులకు అందజేశారు.

## తెలంగాణ ఎడ్ సెట్ ఫలితాలు విడుదల

తెలంగాణ ఎడ్సెట్ 2024 ఫలితాలు జూన్ 11న విడుదలయ్యాయి. రాష్ట్రంలోని పలు కాలేజీల్లోని రెండేళ్ల బీఎడ్ (బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్) కోర్సుల్లో ప్రవేశాలకు జరిపిన టీజీ ఎడ్సెట్ ఫలితాలను ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ లింబాద్రి, కన్వీనర్ ఆచార్య మృణాళిని తదితరులు విడుదల చేశారు. గత నెల మే 23వ తేదీన నిర్వహించిన ఎడ్ సెట్ కి మొత్తం 29,463 మంది హాజరయ్యారు. ఎడ్ సెట్ పరీక్షలు నల్గొండలోని మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. అతి త్వరలోనే కౌన్సెలింగ్ కి సంబంధించిన వివరాలను వెబ్ సైట్ లో అందుబాటులో ఉంచనున్నట్లు వెల్లడించారు.

# కాంగ్రెస్ పోస్టుమార్టం

హైదరాబాద్: లోక్ సభ ఫలితాలపై కాంగ్రెస్ నేతలు తప్పెక్కడ జరిగిందా అని విశ్లేషించుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత ఆరు నెలలకు జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ కు సగభాగమే విజయం దక్కింది. సీఎం రేవంత్ రెడ్డి మిషన్-15 అంటూ పార్లమెంట్ ఎన్నికలలో 15 స్థానాలు గెలిచేలా వ్యూహాలు అమలుచేశారు. దాదాపు అన్ని నియోజకవర్గాలలో ధీటైన అభ్యర్థులనే నిలబెట్టారు. ఖచ్చితంగా 15 స్థానాలలో గెలుపు అంచనాలు వేసి మరీ ఎన్నికల బరిలో దిగారు. కనీసం 10 నుంచి 12 స్థానాలైనా పక్కాగా వస్తాయని అనుకున్నారు. సగానికి సగమే విజయం సాధించడంపై తప్పెక్కడ జరిగిందని పునరాలోచన చేస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి.అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ అనూహ్య విజయానికి రేవంత్ రెడ్డి అనుసరించిన వ్యూహాలు , పథకాలు ఆ పార్టీ అధికారంలోకి వచ్చేలా చేశాయి. కేవలం ఆరునెలల పాలనలోనే ఏ ప్రభుత్వం పైనా వ్యతిరేకత రాదు. అందులో ఆరు నెలలలోనే దాదాపు 5 పథకాలు అమలు జరిగేలా చేయడంలో రేవంత్ రెడ్డి చేసిన కృషికి అంతా హ్యాట్సాప్ చెబుతున్నారు.నియోజకవర్గాల వారీగా ఏ పార్టీకి ఎంత ఓటు బ్యాంకు నమోదైంది, కాంగ్రెస్ అంచనాలు ఎందుకు మారాయనే అంశాలపై రేవంత్ రెడ్డి సీనియర్లతో చర్చించినట్లు సమాచారం.

వాస్తవానికి అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే లోక్ సభ ఎన్నిక లలో కాంగ్రెస్ ఓటు షేర్ పెరిగింది. ఇదొక్కటి చాలు రేవంత్ పై తెలంగాణ ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని రుజువు చేసేందుకు అని రాజకీయ పండితులు చెబుతున్నారు. ఆరునెలల పాలనలో ఆరు గ్యారంటీల అమలు పై ప్రజలలో నమ్మకం ఏర్పడిందనడంలో ఎలాంటి సందేహం లేదని కాంగ్రెస్ సీనియర్లు చెబుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికలలో కేవలం 20 శాతం ఓట్లను మాత్రమే సాధించిన బీజేపీకి కేవలం ఆరునెలల వ్యవధిలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో 35 శాతం ఎందుకు పెరిగింది అనే విషయంపై తీవ్రంగా చర్చ జరిపినట్లు సమాచారంఅసలు మిషన్-15 అంచనాలు తప్పడం వెనక బీఆర్ఎస్, బీజేపీ మ్యాచ్ ఫిక్సింగే కారణం అని పార్టీ సీనియర్లు భావిస్తున్నారు. బీఆర్ఎస్ ఓటు బ్యాంకు బీజేపీకి షిఫ్ట్ కాకుండా ఉన్నట్టయితే కాంగ్రెస్‌కు అడ్వాంటేజ్‌గా మారేదని, కానీ రెండు పార్టీలూ కాంగ్రెస్‌ను ఉమ్మడి శత్రువుగా భావించి లోపాయకారీగా వ్యవహరించడం వల్లనే అంచనాలు తప్పాయని చర్చించుకున్నట్టు తెలిసింది. బీఆర్ఎస్ పట్ల ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను ఆ పార్టీ పెద్దలు, అభ్యర్థులు గమనించారని, గెలవడం కష్టమేనన్న అభిప్రాయానికి వచ్చి బీజేపీకి సాయం చేసే ఎత్తుగడలను అవలంబించారనే భావనకు వచ్చారు. బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి మళ్లుతాయనే అంశాన్ని తొలుత సీరియస్‌గా పరిగణనలోకి తీసుకోలేక పోయామని, దాని తీవ్రతను గుర్తించినట్టయితే వ్యూహం మరోలా ఉండి ఉండేదన్న అభిప్రాయాన్ని సీనియర్లు వ్యక్తం చేసినట్లు సమాచారం. కాంగ్రెస్ కచ్చితంగా గెలుస్తుందనుకునే నియోజకవర్గాల్లో లెక్కలు తప్పడానికి కారణం అనూహ్యంగా బీఆర్ఎస్ ఓటు బ్యాంకు బీజేపీకి బదిలీ కావడమేననే కంక్లూజన్‌కు వచ్చారు పార్టీ సీనియర్లంతా .అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ షేర్ లోక్‌సభ ఎన్నికల్లో పెరిగిందని, కానీ కొన్ని అసెంబ్లీ సెగ్మెంట్లలో ఓట్లలో తేడా రావడంపైనా వీరిద్దరి మధ్య చర్చ జరిగింది. నవంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పడిన ఓట్ల కంటే ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల్లో అవే సెగ్మెంట్లలో తక్కువ ఓట్లు పోలైన అంశాలపైనా సీనియర్లతో లోతుగా చర్చలు జరిగినట్టు సమాచారం. పార్టీ కేడర్ క్షేత్రస్థాయిలో తగినంతగా కష్టపడకపోవడమా? లేదా బీజేపీ తన ఓటు బ్యాంకును పెంచుకోగలిగిందా? లేదా బీఆర్ఎస్ ఓట్లు డైవర్ట్ కావడం వల్లనే ఓట్ షేర్‌లో వ్యత్యాసం వచ్చిందా..? ఇలాంటి అంశాలపైనా సీనియర్లు చర్చించుకున్నారు. ఆయా లోక్‌సభ నియోజకవర్గాల్లో పార్టీల వారీగా పడిన ఓట్ల వివరాలకు అనుగుణంగా రహస్య సమీక్ష జరిగింది.దీనిపై అధిష్టానానికి త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి ఓ నివేదిక ఇవ్వనున్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో మూడ్రోజుల పాటు వర్షాలు



నైరుతి రుతుపవనాల ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తున్నాయి. మూడ్రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు కురుస్తాయని తెలిపింది. తెలంగాణలోని నల్గొండ, సూర్యాపేట, రంగారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నారాయణపేట, గద్వాల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది హైదరాబాద్ వాతావరణ కేంద్రం. అటు ఏపీలోనూ అల్లూరి, కృష్ణా, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, రాయలసీమ జిల్లాల్లో నేడు పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ స్పష్టం చేసింది.

## మార్కెట్లో అగ్నిప్రమాదం..1000 జంతువులు మృతి

హైదరాబాద్ : బ్యాంకాక్లో ఉన్న ఫేమస్ ఓపెన్ ఎయిర్ చాటుచక్ మార్కెట్లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఆ ప్రమాదంలో సుమారు వెయ్యి జంతువులు ప్రాణాలు కోల్పోయాయి. వీటిల్లోపక్షులు, కుక్కలు, పిల్లులు, సర్పాలు ఉన్నాయి. పెంపుడు జంతువుల కేజ్లలో ఉన్న ఎలుకలు, పైతాన్లు కూడా కాలి బూడిదయ్యాయి. ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపించాయి. అయితే ఈ ప్రమాదంలో




ఎవరికీ గాయాలు కాలేదు. చాటుచాక్ మార్కెట్లో వేల షాపులు ఉన్నాయి. చిన్న చిన్న సందుల్లో ఉండే ఈ షాపులకు కస్టమర్లు కూడా వేల సంఖ్యలో వస్తుంటారు. దక్షిణ ఆసియాలో ఇది చాలా పెద్ద మార్కెట్. కేవలం శని, ఆదివారాల్లో ఆ మార్కెట్కు దాదాపు రెండు లక్షల మంది టూరిస్టులు వస్తుంటారు. అగ్నిప్రమాదం వల్ల పెట్ జోన్లో ఉన్న 118 షాపులు మంటల్లో ఆహుతయ్యాయి.

# అదానీ డిఫెన్స్ & ఏరోస్పేస్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్య ఒప్పందం..




అదానీ ఎంటర్‌ప్రైజెస్ అనుబంధ సంస్థ అదానీ డిఫెన్స్ %డ% ఏరోస్పేస్ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)కి చెందిన ఎడ్జ్ గ్రూప్‌తో ఒప్పందం కుదుర్చుకుంది.

ఇక నుంచి రెండు గ్రూపులు సంయుక్తంగా క్షిపణులు, ఆయుధాలను అభివృద్ధి చేస్తాయనున్నాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఆధారిత ఎడ్జ్(%జుణ+జు%) గ్రూప్ ప్రపంచంలోనే అతిపెద్ద అధునాతన సాంకేతికత, రక్షణ సంస్థగా పేరుగాంచింది. %జుణ+జు% గ్రూప్ లో 25 కంపెనీలు ఉన్నాయి. సైనిక, పౌర రంగాలకు సంబంధించిన సాంకేతికతలను ఉత్పత్తులు చేస్తుంది. %జుణ+జు% గ్రూప్ ప్రపంచంలోని టాప్ 3 ఆయుధ తయారీదారులలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఈ ఒప్పందం లక్ష్యం.. రెండు కంపెనీల రక్షణ, ఏరోస్పేస్ సామర్థ్యాలను ప్రభావితం చేసే గ్లోబల్ ప్లాట్‌ఫారమ్‌ను రూపొందించడం. వాటి సంబంధిత ఉత్పత్తుల పోర్ట్‌ఫోలియోలను ఒకచోట చేర్చడం. ప్రపంచ, స్థానిక వినియోగదారుల అవసరాలను తీర్చడం.

ఒప్పందం ప్రకారం.. ఇరు సంస్థలు క్షిపణులు, ఆయుధాలు, ప్లాట్‌ఫారమ్‌లు, మానవరహిత, వాయు రక్షణ ఉత్పత్తులను తయారు చేస్తాయి. ఈ ఒప్పందం ద్వారా.. భారతదేశం-%ఖాూజు% లలో %=ఊణ% సౌకర్యాలను సృష్టించేందుకు పని చేయబడుతుంది. దీని ద్వారా దక్షిణాసియా దేశాలలో.. పెరుగుతున్న ప్రపంచ మార్కెట్‌లో ఉనికిని నెలకొల్పవచ్చు. ఇందులో డిఫెన్స్, ఏరోస్పేస్ సొల్యూషన్స్‌కు సంబంధించిన ఉత్పత్తుల అభివృద్ధి, తయారీ, నిర్వహణ చేపడతారు. ఈ ఒప్పందం గురించి అదానీ డిఫెన్స్ %డ% ఏరోస్పేస్ సీఈవో (%జజుూ%) ఆశిష్ రాజ్‌వంశీ మాట్లాడుతూ.. "రక్షణ సామర్థ్యాలకు సంబంధించిన కొత్త దిశలను అభివృద్ధి చేయడానికి ఈ ఒప్పందం నాందిని సూచిస్తుంది. ఇది భారతదేశం మరియు %ఖాూజు% మధ్య అధునాతన సాంకేతిక పురోగతి, ద్వైపాక్షిక రక్షణ సహకారాన్ని అందిస్తుంది. రక్షణ, ఏరోస్పేస్ రంగంలో అత్యాధునిక పరిష్కారాలను అందించడమే కాకుండా, గ్లోబల్ డిఫెన్స్‌లో భారీ బెంచ్‌మార్క్‌ను సెట్ చేస్తుంది." అని పేర్కొన్నారు.

# నిజమైన "సేవక్" అహంకారిగా ఉండరు.. ఎన్నికల తర్వాత ఆర్ఎస్ఎస్ చీఫ్ వ్యాఖ్యలు..



లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ కీలక వ్యాఖ్యలు చేశారు. నిజమైన స్వయం సేవక్ అహంకారాన్ని ప్రదర్శించకుండా, ఇతరులకు ఇబ్బంది కలిగించకుండా మర్యాదగా కొనసాగడం ద్వారా ప్రజలకు సేవ చేయాలని ఆయన సూచించారు.

బీజేపీ జాతీయవాదంపై దూకుడుగా ప్రచారం చేసినప్పటికీ, 10 ఏళ్లలో మొదటిసారిగా మెజారిటీ మార్క్ 272కి తక్కువగా సీట్లు పడిపోయాయని ఆయన వ్యాఖ్యానించారు. ప్రస్తుతం మోదీ 3.0 ప్రభుత్వం చంద్రబాబు నాయుడు టీడీపీ, జేడీయూ నితీష్ కుమార్‌లపై ఆధాపడింది. బీజేపీకి సొంతగా 240 సీట్లు ఉన్నాయి.

నాగ్‌పూర్‌లో జరిగిన సంఘ్ కార్యక్రమంలో మోహన్ భగవత్ మాట్లాడారు. రాజకీయ పార్టీలు, నేతలు ఒకరినొకరు దూషించుకునే క్రమంలో వర్గాల మధ్య చీలికలకు కారణమవుతున్నామనే విషయాన్ని పరిగణలోకి తస్సీకోలేదని అన్నారు. ఆర్ఎస్ఎస్‌ని కూడా ఇందులోకి లాగుతున్నారని దుయ్యబట్టారు. ఎన్నికల ప్రచారంలో ఇతరులను దుర్వినియోగం చేయడం, టెక్నాలజీని దుర్వినియోగం చేయడం, తప్పుడు వార్తలను ప్రచారం చేయడం సరికాదన్నారు. మణిపూర్ వివాదాన్ని పరిష్కరించాల్సిన అవసరాన్ని ఆయన ప్రాధాన్యతగా నొక్కిచెప్పారు. మణిపూర్ శాంతి కోసం ఎదురుచూసి ఏడాది అయింది. గత 10 సంవత్సరాలుగా రాష్ట్రం శాంతియుతంగా ఉంది, కానీ అకస్మాత్తుగా, మళ్ళీ తుపాకీ సంస్కృతి పెరిగింది. వివాదాన్ని ప్రాధాన్యతగా పరిష్కరించడం చాలా ముఖ్యమని ఆయన చెప్పారు. మణిపూర్ పరిస్థితిని ప్రాధాన్యతతో పరిష్కరించాలి, దేశం ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టిపెట్టాలని కోరారు. మణిపూర్ గత ఏడాది మే 3న ఇంఫాల్ లోయకు చెందిన మెయిటీస్ మరియు కొండ ఆధారిత కుకీల మధ్య వివాదం చెలరేగిన తర్వాత జాతి హింసకి కారణమైంది.ఫలితంగా 200 మందికి పైగా మరణించారు మరియు వేలాది మంది నిరాశ్రయులయ్యారు.

# భారతదేశానికి వ్యవసాయ రంగం చాలా కీలకం

**విద్యార్థులు ఆత్మవిశ్వాసం, అంకితభావంతో ముందుకెళ్లాలి : రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్**

**- ఘనంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం**




రాజేంద్రనగర్: దేశానికి వ్యవసాయ రంగం కీలకమని, మానవ సమాజం మనుగడకి వ్యవసాయమే ప్రధాన ఆధారమని రాష్ట్ర గవర్నర్ రాధాకృష్ణన్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన వ్యవసాయ విద్యాలయం ఆరవ స్నాతకోత్సవానికి గవర్నర్ హాజరై మాట్లాడారు. వ్యవసా యానికి కీలకం విత్తనం అని, యూనివర్సిటీ మెరుగైన వంగడాల్ని రైతాంగానికి అందిస్తుండటం హర్షదాయకమని అన్నారు. విద్యార్థి దశ నుంచి ఉద్యోగ దశలోకి ప్రవేశిస్తున్న విద్యార్థులు.. ఆత్మవిశ్వాసం, అంకితభావంతో ముందుకెళ్లాలని సూచించారు. జీవితంలో ఒడిదుడుకులు సహజమని, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. రైతులు పరిశోధన, ప్రయోగ ఫలితాలని ప్రత్యక్షంగా చూస్తేనే వాటిని స్వీకరిస్తారని, శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని గుర్తించాలని అన్నారు. నీటి సమర్థ యాజమాన్యం ఉత్పత్తి, ఉత్పాదకతల పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. భారతీయ స్టేట్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్ చల్లా శ్రీనివాసులుశెట్టి మాట్లాడుతూ.. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన తాను ఈ వ్యవసాయ కళాశాలలోనే చదివానని, తానీనాడు ఈ స్థానంలో ఉన్నందుకు గర్విస్తున్నానన్నారు. 77 ఏండ్ల స్వతంత్ర భారతదేశం అనేక రంగాల్లో అభివృద్ధి చెందిందని, త్వరలోనే ప్రపంచంలోనే మూడవ ఆర్థిక వ్యవస్థగా అవతరించనున్నదని తెలిపారు. 2047 నాటికి 'వికసిత్ భారత్'గా పరిణమించనున్నామని తెలిపారు. వ్యవసాయంతో పాటు చేపల పెంపకం, నూనె గింజల ఉత్పత్తి, ఉత్పాదకత పెరగడం, పౌల్ట్రీ రంగ అభివృద్ధితో దేశంలో ఇంద్రధనస్సు విప్లవం సాగుతుందన్నారు. రుతుపవనాల సరళిలో మార్పులు, నీటి వనరుల తరుగుదల, మారుతున్న ఆహారపు అలవాట్లు, మారుతున్న టెక్నాలజీలు వ్యవ సాయానికి కొత్త సవాళ్లు తీసుకొస్తున్నాయన్నారు. వ్యవసాయ రంగంలో పరిశోధనలకి కేటాయింపులు పెరగాలని, గిడ్డంగుల నిర్మాణం, ఫుడ్ ప్రాసెసింగ్‌లకి ప్రాధాన్య ఇవ్వాలని సూచించారు. దేశంలో వ్యవసాయ స్టార్టప్‌ల ప్రాధాన్యం పెరిగిందని యువత ఈ అవకాశాల్ని అందుపుచ్చుకొని అగ్రిప్రెన్యూర్స్‌గా మారాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యవసాయ కార్యదర్శి, ఇన్‌చార్జి ఉపకులపతి ఎం. రఘునందన్‌రావు విశ్వవిద్యాలయం సాధించిన ప్రగతిని వివరించారు. ఈ సందర్భంగా 587 మందికి అండర్ గ్రాడ్యుయేట్ పట్టాల్ని,165 మందికి పీహెచ్‌డీ, పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టాల్ని అందించారు. 11 మంది పీజీ విద్యార్థులు, 12 బంగారు పతకాల్ని, 8 మంది యూజీ విద్యార్థులు 19 బంగారు పతకాలని సాధించారు. వీరిని గవర్నర్, శ్రీనివాసులు శెట్టి, ఉపకులపతి, తదితరులు అభినం దించారు. బజ్జూరి దివ్య, వెలిచాల సాయి ప్రత్యూష చెరొక ఆరు బంగారు పతకాల్ని సాధించారు. ఈ కార్యక్ర మంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ పి. రఘురామిరెడ్డి, వర్సిటీ అధి కారులు, బోర్డు సభ్యులు, అకాడమిక్ కౌన్సిల్ సభ్యులు, విశ్వవిద్యాలయ పూర్వ ఉప కులపతులు, అధికారులు, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# దుమ్ము రేపిన హెరిటేజ్ షేర్లు

హైదరాబాద్: లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత రాజకీయాల్లో చాలా ఎత్తుపల్లాలు కనిపిస్తున్నాయి. ఈ ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు కొత్త ప్రభుత్వానికి 'కింగ్ మేకర్' అయ్యారు. కానీ అతని నిజ జీవిత రాణి అంటే అతని భార్య నారా భువనేశ్వరి. ఆమె గత 5 రోజులుగా స్టాక్ మార్కెట్‌లో 'క్వీన్'గా వెలుగొందింది. భువనేశ్వరి షేర్ సంపద ఐదు రోజుల్లో రూ.584 కోట్లు పెరిగింది. భువనేశ్వరి 5 రోజుల్లో 584 కోట్ల రూపాయలను సంపాదించిన కంపెనీ పేరు 'హెరిటేజ్ ఫుడ్స్'. ఈ కంపెనీ ప్రధానంగా పాల ఉత్పత్తులను డీల్ చేస్తుంది. గత 5 రోజులుగా ఈ కంపెనీ షేర్ నిరంతరం పెరుగుతోంది. హెరిటేజ్ ఫుడ్స్‌లో చంద్రబాబు నాయుడు భార్య నారా భువనేశ్వరికి 24.37 శాతం వాటా ఉంది. ఈ కంపెనీ ప్రమోటర్లలో ఆయన కుమారుడు నారా లోకేష్ ఒకరు. అటువంటి పరిస్థితిలో ఏపీలో టీడీపీ అఖండ విజయం, కేంద్ర ప్రభుత్వంలో వారి నిర్ణయాత్మక పాత్ర హెరిటేజ్ ఫుడ్స్ స్టాక్‌ను విపరీతంగా పెంచింది. గత 5 రోజుల్లో నారా భువనేశ్వరి షేర్ల వాల్యుయేషన్ 584 కోట్ల రూపాయలు పెరగడానికి కారణం ఇదే.చంద్రబాబు నాయుడు భార్య నారా భువనేశ్వరి హెరిటేజ్ ఫుడ్స్‌లో 2,26,11,525 షేర్లను కలిగి ఉన్నారు. వారి నిర్ణయాలు కంపెనీ నిర్ణయాలు, పనితీరుపై భారీ ప్రభావాన్ని చూపుతాయి. అందుకే చంద్రబాబు నాయుడు గెలుపు ప్రభావం కంపెనీ షేరు ధరపై కనిపిస్తోంది.మే 31, 2024న మార్కెట్ ముగిసినప్పుడు, హెరిటేజ్ ఫుడ్స్ షేర్లు రూ.402.90 వద్ద ముగిశాయి. దీని తర్వాత వరుసగా 5 రోజుల పాటు వృద్ధిని నమోదు చేయడం కొనసాగించింది. శుక్రవారం ట్రేడింగ్‌లో రూ.661.25 వద్ద జీవితకాల గరిష్ట స్థాయికి చేరుకుంది. కంపెనీ షేరు ధరపై 10 శాతం అప్పర్ సర్క్యూట్ కూడా విధించబడింది. ఈ విధంగా, దాని షేర్ ధర 5 రోజుల్లో 258.35 రూపాయలకు పెరిగింది. దీని కారణంగా నాయుడు భార్య బాగా సంపాదించారు

# కూలోల్ల కడుపుకొట్టి కార్పొరేట్ల బొజ్జలు నింపుతారా?

**- ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తే ఉద్యమం తప్పదు**

**- ఎన్నో పోరాటాల ఫలితమే ఆ చట్టం**

**- మోడీజీ..విదేశీ టూర్లు సరే.. గ్రామీణ పేదల బతుకులు చూడు**

**- కేరళ, తమిళనాడు తరహాలో పనిదినాలు, కూలి పెంచాల్సిందే..**

**- రాష్ట్రంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి**

**- నిధుల పెంపుకోసం కేంద్రంతో పోరాడాలి**

**- అంబుడ్స్‌మెన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలి: వ్యకాస రాష్ట్ర సదస్సులో పలువురు వక్తలు**




హైదరాబాద్: 'ఉపాధి హామీ చట్టాన్ని కేంద్రంలో అధికారంలోకొచ్చిన బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తోంది.ఆ విధానాన్ని విరమించుకోవాలి.ఎన్నో పోరాటాల ఫలితంగా, వామపక్షాల మద్దతుతో నాటి యూపీఏ ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకొచ్చింది. దీంతో ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదల జీవన ప్రమాణాల్లో మార్పులొచ్చాయి. తలెత్తుకుని, ఆత్మగౌరవంతో బతుకుతున్నారు, పెత్తందార్లకు ఇది కంటగింపుగా మారింది. అయినప్పటికీ నాటి ప్రభుత్వం పదేండ్లు ఉపాధి హామీ చట్టాన్ని అప్రతిహతంగా అమలు చేసింది. కేంద్రంలో బీజేపీ అధికారం లోకొచ్చిన తర్వాత క్రమంగా ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్రలు సాగిస్తుంది. బడ్జెట్‌లో నిధులు తగ్గిస్తున్నది. చట్టాన్ని అమలు చేసేవిషయంలో నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తున్నది. కార్పొరేట్ల ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేసే బీజేపీ ప్రభుత్వం కూలీలంటే లెక్కలేకుండా వ్యవహరిస్తున్నది. పేదల పొట్టలు కొట్టి పెద్దల బొజ్జలు నింపేదుకు కుట్ర చేస్తున్నది.'అని పలువరు వక్తలు విమర్శించారు. సోమవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో 'గ్రామీణ ఉపాధి హామీ చట్టం అమలు సవాళ్లు' అనే అంశంపై ఆ సంఘం అధ్యక్షులు జి నాగయ్య, ఉపాధ్యక్షులు బి ప్రసాద్, బి పద్మ, ఉపాధి కార్మికురాలు ఇందిర అధ్యక్ష వర్గంగా రాష్ట్ర సదస్సు నిర్వహించారు. రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క, కేరళ రాజ్యసభ సభ్యుడు శివదాసన్, అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ తదితరులు ప్రసంగించారు. కేరళ, తమిళనాడు తరహాలో పనిదినాలు పెంచి, కూలి పెంచాలని వారు డిమాండ్ చేశారు. దేశ ప్రధాని మోడీ విదేశీ పర్యటనలకు పెట్టే ఖర్చు..గ్రామీణ పేదల జీవన ప్రమాణాల మెరుగుదలకు పెట్టాలని సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉపాధి హామీ కూలీలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. అంబు డ్స్‌మెన్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

కేంద్ర వాటా కోసం పార్లమెంట్‌లో గళం విప్పుతార : మంత్రి సీతక్క

సదస్సులో మంత్రి సీతక్క మాట్లాడుతూ వామపక్షాల మద్దతులో ఉపాధి హామీ చట్టాన్ని నాటి యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని సీతక్క గుర్తు చేశారు. కార్మికులు, రైతులు, కూలీలు, పేదల బాధల్ని అర్థం చేసుకుని..ఎందరో మేధావుల కోరిక మేరకు ఈ చట్టం అమల్లోకి తెచ్చారని చెప్పారు. అది పదేండ్లపాటు అప్రతిహతంగా కొసాగిందన్నారు. కానీ.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత క్రమంగా ఈ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. దేశాన్ని ఉద్ధరిస్తున్నామని చెబుతున్న ఆ ప్రభుత్వ పెద్దలు..కార్మికుల, కర్షకుల పొట్టలెందుకు కొడుతున్నారో చెప్పాలని ప్రశ్నించారు. అదానీ, అంబానీలే మనుషులా? పేదలు మనుషులుగా కనపడటం లేదా? అని నిలదీశారు. కార్పొరేట్ల ప్రయోజనాలే కర్తవ్యంగా పనిచేయటం మానుకోవాలని హితవు పలికారు. 'రాముడు గుళ్లో ఉండాలి..భక్తి గుండెల్లో ఉండాలి'అని సూచిం చారు. ప్రజల బాధలు పట్టించుకోకుండా..వ్యవసాయాన్ని, ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అటవీ హక్కుల చట్టం, సమాచార హక్కు చట్టం, విద్యాహక్కు చట్టాన్ని ఒక్కొక్కటిగా నిర్వీర్యం చేసేందుకు కుట్రలు చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. హక్కులుం దొద్దు..రాజ్యాంగం ఉండొద్దంటే..కుదరదని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలను గ్యారంటీగా అమలు చేస్తుందని స్పష్టం చేశారు. తమ పరిధిలో ఉన్న ప్రతి అవకాశాన్ని ఉపాధి కూలీల కోసం వినియోగిస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన వాటా కోసం పార్లమెం ట్‌లో తమ ఎంపీలు గళం విప్పుతారని చెప్పారు.

# బ్యారేజీలు ఎలా కట్టారు?

**- మాజీ ఈఎన్సీలు, అధికారులపై జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నల వర్షం**

**- ముగ్గురు మాజీ ఈఎన్సీలు సహా 8 మందిని విచారించిన కమిషన్**

**- నేడు 24 మందికి పిలుపు**



హైదరాబాద్: బ్యారేజీలు ఏ విధంగా కట్టారు..? నిర్మాణంలో మీ పాత్ర ఏంటి? షీట్ పైల్సకు బదులుగా సిడెంట్ పైల్సను ఎంచుకు వాడారు..? డిజైన్లు ఏ విధంగా చేశారో నిర్మాణం ఆ విధంగానే జరిగిందా..? తదితర అంశాలతో నీటిపారుదల శాఖ అధికారులపై జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నల వర్షం కురిపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల నిర్మాణంలో చోటుచేసుకున్న నిర్మాణ, నాణ్యతా, నిర్వహణ లోపాలు, అవినీతి పద్ధతులు, నిధుల దుర్వినియోగాన్ని వెలికితీసి వాటికి బాధ్యులను గుర్తించడానికి వీలుగా సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ విచారణ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం బూర్గుల రామకష్ణారావు భవన్‌లో జస్టిస్ పీసీ ఘోష్ మాజీ ఈఎన్సీలు సి మురళీధర్‌రావు, నల్లా వెంకటేశ్వర్లు, సరేందర్‌రెడ్డితోపాటు ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు (ఈఈ)లు యాదగిరి, ఓంకారేశ్వర సింగ్, తిరుపతిలను విచారించారు. దీనికన్నా ముందు సాంకేతిక అంశాలపై ప్రశ్నాపత్రం సిద్ధం చేసుకున్న ఆయన ఆయా ప్రశ్నలకు జవాబులను అధికారుల నుంచి రాబట్టుకున్నారు. డిజైన్ల ప్రకారమే బ్యారేజీల నిర్మాణం జరిగిందా%?%? నిర్మాణం జరుగుతున్న క్రమంలో చోటు చేసుకున్న మార్పులేంటీ..? తదితర అంశాలపై ఆరా తీశారు. ఉదయం నుంచి మధ్యాహ్నం 3 గంటల దాకా కమిషన్ కార్యాలయంలో రహస్యంగా(ఇన్‌కెమెరా) విచారణ జరిగింది. ఇక స్టేట్ డ్యామ్ సేఫ్టీ ఆర్గనైజేషన్(ఎస్‌డీఏ) తో పాటు సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో), క్వాలిటీ కంట్రోల్ విభాగాలకు చెందిన 24 మంది అధికారులను మంగళవారం కమిషన్ ముందు హాజరుకావాలని నోటీసులు వెళ్లాయి.

# నీట్ పరీక్ష ఫలితాలపై విచారణ చేపట్టాలి

**- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని రద్దు చేయాలి**

**- విద్యార్థులు నష్టపోకుండా రీ- ఎగ్జామ్ నిర్వహించాలి : ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు**

**- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నారాయణగూడ చౌరస్తాలో నిరసన**




సిటీ: నీట్ పరీక్ష ఫలితాలు, పరీక్ష నిర్వహణపై తల్లిదండ్రుల్లో ఆందోళన వ్యక్తమవుతున్న నేపథ్యంలో వెంటనే సమగ్ర విచారణ చేపట్టాలని, విద్యార్థులందరికీ తగిన న్యాయం చేయాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల నిరసన కార్యక్రమాలు చేశారు. అందులో భాగంగా హైదరాబాద్ నారాయణగూడ చౌరస్తాలో నిరసన తెలిపారు. ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు లెనిన్ గువేరా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.నాగరాజు మాట్లాడారు. నీట్ పరీక్ష మే 5న జరిగిందని, పరీక్షకు ముందే పేపర్ లీక్ అయిందే ఆరోపణలు వచ్చినా ఎన్‌టీఏ పరీక్షలు నిర్వహించిందని విమర్శించారు. లీకేజీ అంశంలో బీహార్‌లో 13 మందిని అరెస్టు చేశారని, హర్యానాలో పరీక్ష పేపర్ తీసుకుని బయటకు వచ్చారన్నారు. ఇలాంటి అనుమానాలు అనేకమున్నా.. ప్రభుత్వంగానీ, ఎన్‌టీఏగానీ సరైన చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్‌టీఏ తీరుపై దేశవ్యాప్తంగా అనేక అనుమానాలు, అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో పరీక్ష నిర్వహణపై ప్రత్యేక దర్యాప్తు సంస్థలతో సమగ్ర న్యాయ విచారణ జరిపించి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. నీట్ పరీక్ష ఫలితాల్లో హర్యానాలో ఒకే పరీక్ష కేంద్రం ఒకే సీరియల్ నెంబర్లతో కూడిన విద్యార్థులు 8 మందికి రెండు, మూడో ర్యాంకులు రావడం ఎలా సాధ్యమైందని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. లక్షలాది మంది విద్యార్థులు దీనిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారని, దేశంలోని సుమారు 24 లక్షల మంది విద్యార్థుల జీవితంతో ముడిపడి ఉన్న అంశమని అన్నారు. నీట్ పరీక్షల నిర్వహణ, ఎన్‌టీఏ వ్యవహరించిన తీరుపై పూర్తిస్థాయి విచారణ చేపట్టి విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీనికి కేంద్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. నీట్ పరీక్షలో నెగెటివ్ మార్కింగ్ ఉన్నందున ఎవరికి 718, 719 మార్కులు రావని అలాంటిది గ్రేస్ మార్కుల పేరుతో ర్యాంకులు ఇచ్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే నీట్ పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేశారు.

జిల్లా కార్యదర్శి అశోక్ రెడ్డి మాట్లడుతూ.. లక్షలాది రూపాయలు కార్పొరేట్ విద్యాసంస్థల్లో వెచ్చించి కష్టపడి విద్యార్థులు చదువుకుంటుంటే పేపర్ లీకేజీలను బీజేపీ ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, కనీసం చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేపర్ లీకేజీ ఘటనపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు రమ్య, రమేష్, హైదరాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు స్టాలిన్, శ్రీమాన్, నాగేందర్, సహాయ కార్యదర్శులు చరణ్‌శ్రీ, సహాన, నాయకులు విఘ్నేష్, సుష్మా, శ్రీరామ్, ఏసుదాస్, రాజేష్ పాల్గొన్నారు.

# గుమ్మడికాయ కొట్టిన అశోక్ గల్లా 'దేవకీ నందన వాసుదేవ'




టాలీవుడ్ స్టార్ హీరో మహేశ్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం దేవకీ నందన వాసుదేవ జాంబిరెడ్డి, హనుమాన్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ వర్మ ఈ చిత్రానికి కథనందిస్తుండగా.. గుణ 369 ఫేం అర్జున్ జంధ్యాల దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాలో అశోక్ గల్లా సరసన హీరోయిన్‌గా మాజీ మిస్ ఇండియా (2020) మానస వారణాసి నటిస్తుంది. ఇప్పటికే మూవీ నుంచి టీజర్‌తో పాటు ఫస్ట్ సింగిల్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా ఈ మూవీ షూటింగ్ కంప్లీట్ చేసుకున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ఈ సందర్భంగా కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఇక త్వరలోనే ఈ చిత్ర విడుదల తేదీని అనౌన్స్ చేయనున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించారు. నల్లపనేని యామిని సమర్పణలో లలితాంబికా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సోమినేని బాలకృష్ణ (ఎన్ఆర్ఐ) ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాకు సాయి మాధవ్ బుర్రా సంభాషణలు అందిస్తుండగా.. భీమ్స్ సిసిరోలియో మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రానికి ప్రసాద్ మూరెళ్ల సినిమాటోగ్రాఫర్ కాగా తమ్మిరాజు ఎడిటర్. ఇక కార్తికేయ హీరోగా అర్జున్ జంధ్యాల చివరగా డైరెక్ట్ చేసిన గుణ 369 బాక్సాఫీస్ వద్ద డిజాస్టర్‌గా నిలిచింది. ఈ సారి ఎలాగైనా మంచి హిట్టు కొట్టాలని చూస్తున్నాడు అర్జున్ జంధ్యాల.

# విశ్వక్‌సేన్, రవితేజ మెకానిక్ రాయ్ షూటింగ్ సంగతేంటి..?




టాలీవుడ్ హీరో విశ్వక్‌సేన్ ఇటీవలే గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాతో ప్రేక్షకుల ముందుకొచ్చాడని తెలిసిందే. మే 31న విడుదలైన ఈ చిత్రానికి మిక్స్‌డ్ రివ్యూస్ వచ్చాయి.

కాగా విశ్వక్ సేన్ నటిస్తోన్న మరో సినిమా మెకానిక్ రాకీ . ఈ చిత్రంలో మీనాక్షి చౌదరి ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది.

రవితేజ ముళ్లపూడి (డెబ్యూ) దర్శకత్వంలో %ూ% 10 ప్రాజెక్టుగా తెరకెక్కుతోంది. విశ్వక్‌సేన్ చేతిలో పానను పట్టుకొని పైకి చూపిస్తున్న స్టిల్ షేర్ చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. కాగా మాస్ కా దాస్ ఇక తన ఫోకస్‌ను మెకానిక్ రాయ్‌పై పెట్టేశాడట. జెట్‌స్పీడ్‌లో కొనసాగుతున్న ఈ మూవీ షూట్‌లో విశ్వక్‌సేన్ పాల్గొంటున్నాడని ఇన్‌సైడ్ టాక్. షూటింగ్ పూర్తవగానే విడుదల తేదీపై క్లారిటీ ఇవ్వనున్నారు మేకర్స్.హై ఫోర్స్ ఇంజిన్ త్వరలోనే షురూ అవుతుంది..ఫన్ రైడ్ కోసం రెడీగా ఉండండి.. అంటూ విశ్వక్‌సేన్ టీం ఇప్పటికే లాంఛ్ చేసిన పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీని ఎస్ఆర్‌టీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై రామ్ తల్లూరి నిర్మిస్తున్నారు. జేక్స్ బిజోయ్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.ఈ మూవీతో మాస్ కా దాస్ తనలోని ఫన్ యాంగిల్‌తో వినోదాన్ని అందించేందుకు రెడీ అవుతున్నట్టు ఇప్పటివరకు షేర్ చేసిన రషెస్ చెప్పకనే చెబుతున్నాయి. విశ్వక్ సేన్ మరోవైపు రామ్ నారాయణ్ దర్శకత్వంలో %ూ%12 చిత్రంలో నటిస్తున్నాడు. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్ నిర్మించనుంది.

# 'మహారాజ'ని తెలుగు ఆడియన్స్ డెఫినెట్ గా ఇష్టపడతారనే నమ్మకం వుంది

**: ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ లో హీరో విజయ్ సేతుపతి**



మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి మోస్ట్ ప్రెస్టీజియస్ 50వ మైల్ స్టోన్ మూవీ 'మహారాజ'రిలీజ్ కి రెడీ అయ్యింది. నితిలన్ సామినాథన్ దర్శకత్వంలో ప్యాషన్ స్టూడియోస్, ది రూట్ బ్యానర్స్ పై సుధన్ సుందరం, జగదీష్ పళనిసామి ప్రతిష్టాత్మకంగా నిర్మించారు. అనురాగ్ కశ్యప్ పవర్ ఫుల్ రోల్ లో నటించారు. విజయ్ సేతుపతికి ఇది 50వ సినిమా కావడంతో మెమరబుల్ హిట్ అందించడం కోసం దర్శకుడు చాలా కేర్ తీసుకున్నాడు. నిర్మాతలు ఈ ప్రాజెక్ట్‌ని హ్యూజ్ బడ్జెట్ తో లావిష్ గా నిర్మించారు. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రైలర్ హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేశాయి. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ హౌస్ ఎన్‌విఆర్ సినిమా ఈ మూవీని ఏపీ, తెలంగాణలలోమ్యాసీవ్ గా రిలీజ్ చేయనుంది. ఈ సినిమా జూన్ 14న థియేట్రికల్ రిలీజ్ కానున్న నేపథ్యంలో గ్రాండ్ గా ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

ప్రీరిలీజ్ ప్రెస్ మీట్ లో హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. ముందుగా రామోజీరావు గారికి అంజలి ఘటిస్తున్నాను. ఆయన మృతి ఎంతో బాధకలిగించింది. హైదరాబాద్‌తో కంటే రామోజీ ఫిల్మ్‌సిటీతోనే నాకు మోమోరిస్ ఉన్నాయి. 2005లో ధనుష్ సినిమా కోసం తొలిసారి ఫిల్మ్‌సిటీకి వెళ్లాను. సినిమాకు సంబంధించి ఏం కావాలో అవన్నీ ఫిల్మ్‌సిటీలో కనిపించడం చూసి స్టన్ అయిపోయాను. ఎన్నో సంవత్సరాలుగా ఎంతోమంది దర్శకులు మంచి సినిమాలు తీస్తున్నారంటే అందులోని సదుపాయాలే కారణం. రామోజీరావు గారి విజన్‌కు ఫిల్మ్‌సిటీనే నిదర్శనం. సినిమా పరిశ్రమకు ఆయన అందించిన సేవలకు కృతజ్ఞతలు.

పిజ్జా ప్రమోషన్స్ కి ఇక్కడికి వచ్చాను. చాలా ఏళ్ల తర్వాత మళ్ళీ హైదరాబాద్ ప్రమోషన్స్ కి రావడం ఆనందంగా వుంది. మహారాజ 50వ సినిమా. ఈ సినిమాపై చాలా కాన్ఫిడెన్స్ తో వున్నాం. ఈ సినిమాని చాలా మందికి చూపించాం. చూసిన అందరికీ నచ్చింది. తెలుగు ప్రేక్షకులందరూ సినిమాని ఇష్టపడతారనే నమ్మకం వుంది. జూన్ 14న సినిమా విడుదలౌతుంది. తప్పకుండా అందరూ థియేటర్స్ కి వచ్చి సినిమాని చూడాలి' అని

హీరోయిన్ మమతా మోహన్ దాస్ మాట్లాడుతూ.. తమిళ్ లో కొంత బ్రేక్ తర్వాత చేస్తున్న సినిమా ఇది. ఈ సినిమాలో భాగం కావడం గర్వంగా వుంది. చాలా మంచి స్క్రిప్ట్ ఇది. యూనిక్ స్క్రీన్ ప్లే. ఇలాంటి సినిమా ఈ మధ్య కాలంలో చూడలేదు. ఆడియన్స్ కి ఒక డిఫరెంట్ ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. సేతు గారికి నేను పెద్ద ఫ్యాన్ ని. ఆయనతో వర్క్ చేయడం ఆనందంగా వుంది. అలాగే అనురాగ్ గారితో వర్క్ చేయడం కూడా గ్రేట్ ఎక్స్ పీరియన్స్. డైరెక్టర్ చాలా యునిక్ గా తీశారు. తప్పకుండా ఈ సినిమా మీ అందరికీ నచ్చుతుంది' అన్నారు.

డైరెక్టర్ నితిలన్ సామినాథన్ మాట్లాడుతూ.. అందరికీ నమస్కారం. మాది చిత్తూరు పక్కన చిన్న విలేజ్. చిన్నప్పటినుంచి చిరంజీవి సర్, బాలకృష్ణ సర్, నాగార్జున సర్ ఇలా అందరి సినిమాలు చూస్తూ పెరిగాను. విజయ్ సేతుపతి గారి యాభైవ సినిమాతో మీ అందరినీ కలుసుకోవడం ఆనందంగా వుంది. తెలుగు ప్రేక్షకులు సినిమా అంటే చాలా ఇష్టం, పాషన్. ఎన్వీ ప్రసాద్ గారితో పాటు అందరికీ థాంక్స్' చెప్పారు.

అభిరామి మాట్లాడుతూ.. చాలా ఏళ్ల తర్వాత తెలుగు సినిమాతో ఇక్కడి రావడం ఆనందంగా వుంది. మంచి కథ, మాస్ ఎలిమెంట్స్, ప్రేక్షకుడికి కావాల్సిన అన్ని అంశాలు ఇందులో వున్నాయి. అన్నిటికిమించి విజయ్ సేతుపతి గారు వున్నారు. డైరెక్టర్ అద్భుతంగా తీశారు. ఇందులో మంచి పాత్ర చేశాను. ఇంత మంచి సినిమాని తెలుగు ప్రేక్షకులు ముందుకు తీసుకురావడం ఆనందంగా వుంది. తప్పకుండా అందరూ థియేటర్స్ లో చూడాలి' అని కోరారు.

డిస్ట్రిబ్యూటర్ శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. మాకు ఈ సినిమా అవకాశం ఇచ్చిన ఎన్వీ ప్రసాద్ గారికి, సురేష్ గారికి, విజయ్ సేతుపతి గారి థాంక్స్. ఈ సినిమా చూశాను. ఇందులో విజయ్ సేతుపతి గారి నటవిశ్వరూపం చూస్తారు. సినిమా అద్భుతంగా వుంటుంది. తప్పకుండా ఇది చాలా పెద్ద హిట్ అవుతుంది. మీ అందరి ఆశీస్సులు కావాలి' అన్నారు.నిర్మాత ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ.. మీడియా దిగ్గజం, సినిమా పరిశ్రమకు ఎన్నో గొప్ప సినిమాలు అందించిన రామోజీరావు గారికి మా యూనిట్ తరపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం. ఆయన సినిమాకి అందించిన సేవలు మరువలేని. ఆయన మరణం పరిశ్రమకు తీరని లోటు. 'మహారాజ'లో ఫ్యామిలీ ఎమోషన్ వుంది. మాస్ వుంది క్లాస్ వుంది. విజయ్ సేతుపతి గారి నటన మరోస్థాయిలో వుంటుంది. ఈ సినిమా తెలుగు ప్రేక్షకులు దగ్గరయ్యే సినిమా. ఖచ్చితం సినిమాని ఆదరిస్తారనే నమ్మకం వుంది. మంచి సినిమా చుశామనే తృప్తిని ఇస్తుంది. విజయ్ సేతుపతి గారి నటవిశ్వరూపం వుంటుంది' అన్నారు.

నటీనటులు: విజయ్ సేతుపతి, అనురాగ్ కశ్యప్, మమతా మోహన్ దాస్, నట్టి (నటరాజ్), భారతీరాజా, అభిరామి, సింగంపులి, అరుల్దాస్, మునిష్కాంత్, వినోద్ సాగర్, బాయ్స్ మణికందన్, కల్కి, సచన నమిదాస్

# రాయన్ విడుదలపై క్లారిటీ.. కొత్త లుక్‌తో ధనుష్ రిలీజ్ అప్‌డేట్

కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ వరుస సినిమాలను లైన్‌లో పెట్టాడని తెలిసిందే. బ్యాక్ టు బ్యాక్ సినిమాల అప్‌డేట్స్ అభిమానులకు ఊపిరాడకుండా చేస్తున్నాయి. ధనుష్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ క్రేజియెస్ట్ ప్రాజెక్ట్ స్వీయ దర్శకత్వంలో రాయన్ . గ్యాంగ్‌స్టర్ డ్రామా నేపథ్యంలో నార్త్ మద్రాస్ బ్యాక్ డ్రాప్‌లో తెరకెక్కుతున్న ఈ మూవీని తమిళం, తెలుగు భాషల్లో రిలీజ్ చేయనున్నారు. ఈ మూవీలో అపర్ణ బాలమురళి, దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా.. ప్రకాశ్ రాజ్, విష్ణువిశాల్, కాళిదాస్ జయరామన్, సందీప్ కిషన్, సెల్వ రాఘవన్, ఎస్‌జే సూర్య కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా రాయన్ విడుదల తేదీపై నెలకొన్ని డైలామాకు చెక్ పెట్టాడు ధనుష్. ఈ చిత్రాన్ని జులై 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేస్తున్నట్టు ప్రకటిస్తూ కొత్త లుక్స్ షేర్ చేశాడు. ఈ స్టిల్స్ సినిమాపై క్యూరియాసిటీని అమాంతం పెంచుతున్నాయి.

# కల్కి 2898 ' ట్రైలర్: ఫెంటాస్టిక్ పెర్ఫార్మెన్స్, ఎక్స్ ట్రార్డినరీ ఎఈచీ తో ఇండియన్ మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ విజువల్ మాస్టర్ పీస్



మోస్ట్ ఎవైటెడ్ అప్ కమింగ్ సైన్స్ ఫిక్షన్ ఎపిక్ 'కల్కి 2898 ంఆ', మ్యాసీవ్ అంచనాలతో ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న ట్రైలర్ ఫైనల్లీ రిలీజ్ అయ్యింది. 'కల్కి 2898 ంఆ' సినిమాటిక్ యూనివర్స్ ని ఎక్స్ ట్రార్డినరీగా పరిచయం చేస్తూ రెండు నిమిషాల యాభై ఒక్క సెకన్ల నిడివి గల ట్రైలర్ ప్రేక్షకులను ఇండియన్ మైథాలజీ వరల్డ్ లోకి తీసుకెళ్ళింది. టాప్ క్లాస్ సైన్స్ ఫిక్షన్, ఎఈచీతో అత్యద్భుతం అనిపించింది. సినిమా ట్రైలర్ తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, కన్నడ, ఇంగ్లిష్ తో సహా పలు భాషల్లో చూడటానికి అందుబాటులో ఉంది.

ఎలక్ట్రిఫైయింగ్ ట్రైలర్‌లో, మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ తన యాక్షన్ పవర్ ని ప్రజెంట్ చేసి, అశ్వత్థామ పాత్రకు ప్రాణం పోశారు. ఉలగనాయగన్ కమల్ హాసన్ తన అద్భుతమైన పాత్రలో నిజంగా గుర్తుపట్టలేనంతగా కనిపిస్తున్నారు. ఎక్సయిట్మెంట్ ని మరింతగా పెంచుతూ ఫ్యూచర్ వెహికల్, బెస్ట్ ఫ్రెండ్ 'బుజ్జి'తో ప్రభాస్ తన పవర్-ప్యాక్డ్ యాక్షన్, కెమిస్ట్రీతో అదరగొట్టారు. దీపికా పదుకొనే ప్రతి ఫ్రేమ్‌లో ఎమోషన్స్ తో నెరేటివ్ కి డెప్త్ ని జోడిస్తుంది. దిశా పటాని తన అద్భుతమైన యాక్షన్ సన్నివేశాలతో ఆకట్టుకుంది. ట్రెయిలర్ హోరిజోన్‌లో 'నయా యుగ్' (కొత్త యుగం) రాబోయే బాటిల్ గురించి రిఫరెన్స్ లతో నిండి ఉంది.

పవర్-ప్యాక్డ్ డైలాగ్‌లు, అద్భుతమైన బీజీఎం, టాప్ క్లాస్ ఎఈచీతో, 'కల్కి 2898 ంఆ' ట్రైలర్ ప్రేక్షకులు ఆడ్రినలిన్-ఫ్లూయిడ్ తో కూడిన సినిమాటిక్ జర్నీని హామీ ఇస్తుంది. ప్రతి అంశంలోనూ అద్భుతం అనిపిస్తూ, బెస్ట్ ఇంటర్ నేషనల్ సినిమా ఎక్స్ పీరియన్స్ ని అందిస్తూ, మేకర్స్ ఎక్స్ ట్రార్డినరీ ట్రైలర్‌ను అందించారు. ట్రూ పాన్-ఇండియన్ మూవీ 'కల్కి 2898 ంఆ' భారతదేశంలోని అత్యుత్తమ ప్రతిభావంతులను ఒకచోట చేర్చింది. బిగ్గెస్ట్ స్టార్ కాస్ట్, టెక్నికల్, మ్యూజిక్, విజువల్స్ మైండ్స్ పని చేస్తున్న కల్కి వివిధ పరిశ్రమల నుండి దేశంలోని అత్యుత్తమ వ్యక్తులకు రిప్రజెంట్ చేస్తోంది.

ట్రైలర్ రిలీజ్ సందర్భంగా దర్శకుడు నాగ్ అశ్విన్ మాట్లాడుతూ "ఈ రోజు నా మనసు చాలా ఎమోషన్స్ తో నిండి ఉంది. ఒక ఫిల్మ్ మేకర్స్ గా ఇండియన్ మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ పట్ల నాకు చాలా పాషన్. 'కల్కి 2898 ంఆ'లో ఈ రెండు ఎలిమెంట్స్ ని మెర్జ్ చేయడం మా ఆర్టిస్ట్ లు. టీం అద్భుతమైన ప్రతిభ, అంకితభావం వల్ల సాధ్యమైంది. ఈ కలని సాకారం చేసుకోవడానికి మాకు చాలా సమయం పట్టింది. మా నిర్మాతలు, స్టార్ కాస్ట్ నుంచి అద్భుతమైన కక్రియేటివ్ మైండ్స్, 'కల్కి 2898 ంఆ' మొత్తం సిబ్బంది, ప్రతి వ్యక్తి ఈ చిత్రానికి ప్రాణం పెట్టి పని చేశారు. ఈ ట్రైలర్ తెలుగు ప్రేక్షకులను, యావత్ దేశాన్ని గర్వించేలా చేస్తుందని, సినిమా కోసం వారిని ఎక్సయిట్ చేసేలా ఉంటుందని మేము ఆశిస్తున్నాము' అన్నారు.

'కల్కి 2898 ంఆ' లో ఇండియన్ బిగ్గెస్ట్ సూపర్ స్టార్స్ అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, ప్రభాస్, దీపికా పదుకొణె, దిశా పటానీ సహా ప్రముఖ నటీనటులు నటిస్తున్నారు. విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వైజయంతీ మూవీస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. మల్టీలింగ్వెల్, మైథాలజీ -ఇన్స్ ప్పైర్డ్ సైన్స్ ఫిక్షన్ విజువల్ వండర్ ఫ్యూచర్ లో సెట్ చేయబడింది. ఈ చిత్రం 2024 జూన్ 27న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ గా విడుదల కానుంది.

# నందమూరి జానకి రామ్ గారి తనయుడు నందమూరి తారక రామారావును హీరోగా పరిచయం చేయడం నా అదృష్టం.

**నందమూరి నాలుగో తరాన్ని పరిచయం చేసే అవకాశం రావడం గొప్ప భాగ్యం**

**: డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి**




-నందమూరి జానకి రామ్ తనయుడు నందమూరి తారక రామారావును హీరోగా పరిచయం చేస్తున్న డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి- న్యూ టాలెంట్ రోర్స్ ఏ బ్యానర్‌పై సినిమాని నిర్మిస్తున్న యలమంచిలి గీత

తెలుగు చిత్రసీమలో విశిష్టమైన నందమూరి వారసత్వాన్ని మరింత ముందుకు తీసుకువెళుతూ, లెజెండరీ శ్రీ ఎన్టీఆర్ ముని మనవడు, హరికృష్ణ మనవడు, దివంగత శ్రీ జానకిరామ్ తనయుడు యంగ్ చాప్ నందమూరి తారక రామారావు ఫిలిమ్స్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇస్తున్నారు. డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి దర్శకత్వం వహిస్తున్న ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ ని "న్యూ టాలెంట్ రోర్స్ ఏ" బ్యానర్‌పై యలమంచిలి గీత నిర్మించనున్నారు. రమేష్ అత్తిలి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.

నందమూరి తారక రామారావు ఇంటెన్స్ ట్రైనింగ్ తీసుకొని, హీరోగా ఎదగడానికి కావాల్సిన స్కిల్స్ అన్నీ నేర్చుకున్నారు. తన అద్భుతమైన కెరీర్‌లో ఎందరో నటీనటులను పరిచయం చేసిన వైవిఎస్ చౌదరి తన కమ్‌బ్యాక్ మూవీతో నందమూరి తారక రామారావును లాంచ్ చేసే బాధ్యతను తీసుకున్నారు.

డైరెక్టర్ వైవిఎస్ చౌదరికి నందమూరి హీరోలతో గొప్ప అనుబంధం వుంది. ఆయన హరికృష్ణ, బాలకృష్ణతో సినిమాలు చేశారు. ఇప్పుడు నందమూరి తారక రామారావుని పరిచయం చేస్తున్నారు. నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈ చిత్రాన్ని అనౌన్స్ చేశారు.

అనౌన్స్ మెంట్ ఈవెంట్ లో డైనమిక్ డైరెక్టర్ వైవిఎస్ చౌదరి మాట్లాడుతూ.. సభకు నమస్కారం. ఈ రోజు మీ అందరిముందు నిల్చోగలిగానంటే అది నా దైవంగా భావించే నందమూరి తారకరామారావు గారి దివ్య మోహన రూపం చలువ. ఆయన దివ్య మోహన రూపం నన్ను సినిమాల వైపు నడిపించింది. పరిశ్రమలోకి వచ్చిన తర్వాత అసిస్టెంట్ గా, అసోసియేట్ గా, కో డైరెక్టర్ గా, డైరెక్టర్, నిర్మాతగా ఇలా అంచెలంచెలుగా ఎదుగుతూ ఎన్ని శాఖలు నిర్వహించిన కూడా ఇప్పటికీ నేను ఎన్టీఆర్ వీర అభిమానిని అని చెప్పుకోవడంలో నాకు ఆనందం వుంటుంది.

అంకితభావంతో నమ్మిన సిద్దాంతం కోసం కష్టపడి పని చేస్తే కన్నకలలు సాకారం అవుతాయనే ఎన్టీఆర్ గారి సిద్ధాంతాన్ని ఆచరించి ప్రపంచం వ్యాప్తంగా ఏందరో వున్నత స్థానాల్లో స్థిరపడ్డారు. నేను సంపాదించిన పేరు ప్రఖ్యాతలు, కీర్తి ప్రతిష్టలు కూడా ఆయన సిద్ధాంతాలనే పెట్టుబడిగా పెట్టి పరిశ్రమలోకి వచ్చాను. అక్కినేని నాగార్జున గారు దర్శకుడిగా నాకు తొలి అవకాశం ఇచ్చారు. హీరో గా ఎవరు కావాలని ఆయన అడిగినప్పుడు కొత్తవారిని పరిచయం చేద్దామని అనుకుంటున్నానని చెప్పాను. ఆ సమయంలో కొత్త వారితో సినిమాలు చేసే పరిస్థితి లేదు. అలాంటి సమయంలో ఆయన ఎలాంటి సంకోచం లేకుండా కొత్తవారిని పరిచయం చేస్తూ సినిమాని నిర్మించడానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా నాకు తొలి అవకాశం ఇచ్చిన నాగార్జున గారికి రుణపడి వుంటాను.

చదువుకునే రోజుల్లోనే రామారావు గారి అభిమాని నుంచి ఎన్టీఆర్ టౌన్ వైడ్ ఫ్యాన్స్ అధ్యక్షుడిగా ఎన్నికైన సమయంలో ప్రపంచంలో అన్నిటికంటే గొప్ప పదవి ఇదని భావించాను. ఆ సమయంలో విడుదలైన వేటగాడు సినిమా చూసి దర్శకుడు రాఘవేంద్రరావు గారికి కూడా వీర అభిమాని అయ్యాను. తదనంతరం రామారావు గారి అబ్బాయి హరికృష్ణ గారు కృష్ణావతారం సినిమాలో చిన్న కృష్ణుని గా నటించారు. తదనంతరం బాలకృష్ణ గారు తాతమ్మ కల సినిమాలో అరంగేట్రం చేశారు. రామారావు గారి తర్వాత బాలకృష్ణ గారిని ఫాలో చేసుకోవాలని అభిమానాల సంఘాలుగా మేమంతా అనుకున్న సమయంలో బాలకృష్ణ గారు ఓ యువ కెరటంలా కనిపించారు. గుడివాడ లో బాలకృష్ణ గారి ఫ్యాన్స్ అసోషియేన్ మొట్టమొదటిగా స్టార్ట్ చేశాం. తదనంతరం బాలకృష్ణ గారి పట్టాభిషేకం సినిమాకి అసిస్టెంట్ డైరెక్టర్ చేరే అవకాశం రావడం ఓ అదృష్టం. నేను ఎదిగిన క్రమంలో నందమూరి బాలకృష్ణ గారితో, హరికృష్ణ గారితో, మహేష్ బాబు గారితో, నాగార్జున గారితో సినిమాలు చేయడంతో పాటు నందమూరి, అక్కినేని హీరోలతో కలసి ఒక కాంబినేషన్ చేయడం, తొలి సినిమాకే నాగేశ్వరరావు గారితో పని చేసే అవకాశం రావడం గొప్ప అదృష్టం.

ఎంతోమంది కొత్తవారి పరిచయం చేస్తూ సక్సెస్ ఫుల్ గా సినిమాలు చేయడం జరిగింది. 'దేవదాస్' తో అఖండ విజయం సాధించడం, సాయి ధరమ్ తేజ్ ని పరిచయం చేయడం.. ఇలా కొత్తవారిని పరిచయం చేయడానికి కేరాఫ్ అడ్రస్ అనే పేరొచ్చింది. తర్వాత ఎవరితో సినిమా చేయాలని ఆలోచించినప్పుడు న్యూ టాలెంట్ రోర్స్ ఏ బ్యానర్ ని స్థాపించడం, యాదృచ్చికంగా బ్యాంకర్ కి ఔఖీ పేరు కలిసి రావడం అదృష్టంగా భావిస్తున్నాను. దీనికి కొత్త ప్రతిభగా ఎవరిని ఎన్నుకోవాలనే ఆలోచన వచ్చినప్పుడు.. తమ్ముల ప్రసన్న కుమార్ గారు ఓ వ్యక్తిని చూపించారు. ఆయన ఎవరో కాదు.. మా దైవం నందమూరి తారకరామారావు గారి ముని మనవడు, మా కథానాయకుడు హరికృష్ణ గారి మనవడు, నందమూరి జానకి రామ్ గారి పెద్ద కుమారుడు నందమూరి తారక రామారావు. నందమూరి నాలుగో తరాన్ని పరిచయం చేసే అవకాశం రావడం నాకు దక్కిన గొప్ప భాగ్యంగా భావిస్తున్నాను. తన కుమారుడు పుట్టినప్పుడే ఓ కలకని కుమారుడికి నందమూరి తారక రామారావు అని పేరు పెట్టారు. ఆ కలని సాకారం చేసుకునే తపన నందమూరి తారక రామారావులో వుంది. తను అద్భుతంగా వున్నాడు. మంచి రూపం. చాలా బావుంటాడు. మంచి నడవడిక వుంది. తనని చూసినప్పుడు ఎన్టీఆర్ పేరుని నాలుగో తరం కొనసాగించేందుకు దేవుడు ప్రకృతి శాసిస్తుందని అనిపించింది. అభిమానులకు ఓ ఆనందకరమైన వార్తలా ఫీలయ్యాను. తనకి తపన, దీక్ష పట్టుదల వున్నాయి. జానకి రామ్ కన్న కలని నడిపించడానికి వచ్చిన మధ్యామాన్ని నేను అని భావిస్తున్నాను.

మంచి కథతో మీ ముందుకు వస్తున్నాం. నందమూరి తారకరామారావు అనే నాలుగో తరం పేరుని ప్రపంచానికి పరిచయం చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను. మా యువరత్న బాలకృష్ణ గారి బర్త్ డే రోజున ఈ విశేషాన్ని ప్రకటించడం మా అదృష్టం. ఇందులో తెలుగు అమ్మాయిని కథానాయికగా పరిచయం చేస్తున్నాం. తను అద్భుతంగా వుంటుంది. త్వరలోనే ఆమెను కూడా పరిచయం చేస్తాం. నా సినిమా ప్రతి సినిమాకి సంగీతం, సాహిత్యానికి పెద్దపీట వేస్తాను. ఈ సినిమా కూడా సంగీతం, సాహిత్యానికి చాలా ప్రాముఖ్యత వుంటుంది. మంచి వేడుకలో వారిని కూడా పరిచయం చేయడం జరుగుతుంది. వారి నాలెడ్జ్ ఈ సినిమా కొండంత అండగా ఉంటుందని భావిస్తున్నాను' అన్నారు.

నిర్మాత యలమంచిలి గీత మాట్లాడుతూ.. మా స్నేహితులు సన్నిహితులు అందరిఅండదండలతో న్యూ టాలెంట్ రోర్స్ ఏ ఫస్ట్ ప్రొడక్షన్ స్టార్ట్ చేయబోతున్నాం. మీ అందరి ఆశీస్సులు ఉంటాయని నమ్ముతున్నాం" అన్నారు. నందమూరి తారక రామారావు ను అద్భుతంగా ప్రజెంట్ చేసే విధంగా వైవిఎస్ చౌదరి కథ, స్క్రీన్‌ప్లే రాశారు. ఖచ్చితంగా, ఈ చిత్రం తెలుగు సినిమా ప్రేక్షకులకు గొప్ప సినిమాటిక్ అనుభూతిని అందిస్తుంది. సినిమా జానర్, హీరోయిన్, ఇతర కీలక అంశాలకు సంబంధించిన వివరాలు త్వరలో తెలియజేస్తారు.

నటీనటులు: నందమూరి తారక రామారావు

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**